


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

బుధవారం, 25 జూన్ 2025

పేజీలు 12




అదనపు భవనాల నిర్మాణాలకు భారీగా నిధులు

కొత్త భవనాలకు స్థలాలను పరిశీలించిన ఎమ్మెల్యే పరిటాల సునీత

## పేదల చదువుల కోసం ఎంతైనా ఖర్చు చేస్తున్న ప్రభుత్వం ఇది : ఎమ్మెల్యే

# కూటమి ప్రభుత్వంలో కస్తూరిబాలకు కొత్త వెలుగులు

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కస్తూరిబా విద్యాలయాలకు కొత్త వెలుగులు వస్తున్నాయని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు.

**రామగిరి మేజర్ న్యూస్**

రాప్తాడు నియోజకవర్గంలోని రామగిరి మండల కేంద్రంలో కస్తూరిబా పాఠశాలకు అదనపు భవనాల నిర్మాణానికి స్థలాన్ని ఆమె పరిశీలించారు. అధికారులు, స్థానిక నాయకులతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పిల్లలకు అనుకూలంగా ఉండే చోట భవనాలు ఉండాలని.. నిర్మాణాలు ఎలా ఉండాలన్నది అధికారులతో చర్చించారు. ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని.. వెంటనే పనులు ప్రారంభం అయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. అంతముందు కస్తూరిబా పాఠశాలను ఆమె పూర్తి స్థాయిలో పరిశీలించారు. భోజనాలు, స్టోర్ వంటి వాటిని పరిశీలించి.. అక్కడ కొన్ని లోపాలకు ఉపాధ్యాయులకు సూచనలు చేశారు. అనంతరం విద్యార్థినులతో మాట్లాడారు. ఆడ పిల్లలు అన్ని విషయాల్లో జాగ్రత్తగా ఉండాలన్నారు. ముఖ్యంగా సెల్ ఫోన్లకు దూరంగా ఉండాలని సూచించారు. అపరిచిత వ్యక్తులు, మాయ మాటలు చెప్పే వారితో అప్రమత్తంగా ఉండాలన్నారు. మీకు ఏమాత్రం అనుమానం వచ్చినా ఉపాధ్యాయులకు తెలియజేయాలన్నారు. మీ దృష్టి చదువు మీద మాత్రమే ఉండాలన్నారు. పాఠశాలలో క్రీడల్ని కూడా ప్రోత్సహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. వారికి చదువుతో పాటు శారీరంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉండాలన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఆత్మకూరు, కురుగుంట, కనగానపల్లి, రామగిరి, చెన్నేకొత్తపల్లి కస్తూరిబా పాఠశాలల్లో అదనపు భవనాల

మిగతా 3లో




## "గర్భిణుల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ "

## డా. ఈ బీ దేవి

**అనంతపురం, మేజర్ న్యూస్ :** జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేయుచున్న వైద్య అధికారులకు గర్భిణి స్త్రీ ల ఆరోగ్యం పై ఇంటిగ్రేటెడ్ హై రిస్క్ ప్రెగ్నెన్సీ మేనేజ్మెంట్ ప్రోటోకాల్స్ పై శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగినది .ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం మాతృ మరణములు శిశు మరణములు నివారించడమే నని శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈబి దేవి తెలియజేశారు. ఈ కార్యక్రమమునకు జిల్లా వ్యాప్తంగా ఉన్న పీహెచ్సీ వైద్యాధికారులు ,అర్బన్ వైద్యాధికారులు హాజరు కావడం జరిగినది. ఈ కార్యక్రమమునకు వైద్య శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ కామేశ్వర ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరు కావడం జరిగినది ఈ కార్యక్రమంలో హై రిస్క్ ప్రెగ్నెన్సీలు ఎలా నివారించాలి అని విపులంగా శిక్షణ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమములో డిస్టిక్ ఇమ్యునైజేషన్ ఆఫీసర్ డాక్టర్ పి యుగంధర్ ,డా అనుపమా జేమ్స్ , డా శ్రీనివాస్ రెడ్డి, డా విష్ణుమూర్తి,సిబ్బంది డి ఎస్ వి రాజు డిస్టిక్ మేనేజర్ వ్యాక్సిన్స్ స్టోర్, శ్యాముల్ ఎస్తేర్ రాణి ప్రమీల సి సుబ్రహ్మణ్యం హాజరు కావడం జరిగినది.

## కల్వర్టుపైకి దూసుకెళ్లిన బస్సు

### తృటిలో తప్పిన ప్రమాదం



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** మండలంలోని జుంజురాం పల్లి గ్రామం మహేష్ తోట వద్ద మంగళవారం ఎస్ఆర్జే బస్సు కల్వర్టుపైకి దూసుకెళ్లింది. బస్సు కింది భాగం కల్వర్టుపై భారం పడడంతో బస్సు ముందుకు కదలక వెనుక టైర్లు గాల్లో తేలుతూ బస్సు ఆగిపోయింది. తృటిలో ప్రమాదం తప్పడంతో బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణీకులు ఊపిరి పీల్చుకున్నారు. స్థానికులు

మిగతా 2లో

# సీడీపీఓలు పని తీరు మార్చుకోవాలి

## ఐసీడీఎస్ పీడీ నాగమణి



**అనంతపురం, మేజర్ న్యూస్**

జిల్లాలో పని చేస్తున్న సీడీపీఓలు తమ పనితీరు మెరుగుపరచుకొని విధి నిర్వహణలో అంకితభావం, చిత్తశుద్ధితో పని చేసి కేటాయించిన లక్ష్య సాధనలో ముందు వరుసలో ఉండేందుకు ప్రయత్నించాలని ఐసీడీఎస్ పీడీ నాగమణి ఆదేశించారు. అనంతపురంలోని ఐసీడీఎస్ జిల్లా కార్యాలయంలోని తన ఛాంబర్ లో మంగళవారం ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆమె సీడీపీఓలనుద్దేశించి మాట్లాడారు. మాతా, శిశు సంరక్షణకు కంకణ బద్దులై పని చేయాలన్నారు. ఐసీడీఎస్ లక్ష్య సాధనలో రాష్ట్రంలోనే జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ చేస్తున్న కృషిలో అందరూ భాగస్వాములై మెరుగైన ఫలితాలు సాధించాలని పేర్కొన్నారు. కొందరు సీడీపీఓల పని తీరుపై కొంతకాలంగా అనేక రకాల ఆరోపణలు వస్తున్నాయని, ఇప్పటికైనా అటువంటి వారు మారకపోతే ఉన్నతాధికారులకు నివేదిక పంపుతామని హెచ్చరించారు. జిల్లా కేంద్రంలో తిష్టవేసుకు కూర్చుంటే కుదరదని, క్షేత్రస్థాయికి వెళ్లి కేటాయించిన లక్ష్యాలను సాధించే దిశగా చొరవ తీసుకోవాలని ఆమె స్పష్టం చేశారు. మూడేళ్లు నిండిన పిల్లలను అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించేందుకు ఇంటింటికి వెళ్లి గుర్తించాలని సూచించారు. ఆరేళ్లు నిండిన పిల్లలను ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చేర్పించాలని సూచించారు. డైరెక్టరేట్ కార్యాలయం నుంచి అందిన

మిగతా 3లో



## ప్రజల అభ్యున్నతి కోసమే

# ప్రభుత్వం పనిచేస్తుంది

### ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి

**తాడిపత్రి, మేజర్ న్యూస్:** ప్రజల అభ్యున్నతి కోసమే కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం పెద్దపప్పూరు మండలంలోని వరదాయ పల్లి గ్రామంలో పర్యటించారు. పర్యటనలో భాగంగా ప్రతి ఒక్కరిని పలకరిస్తూ మంచి చెడులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామసభలో పాల్గొన్నారు. సభలో ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో ప్రజల సమస్యల పరిష్కారానికి నోచుకోక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటు, గ్రామ అభివృద్ధిని గాలికి వదిలేసారున్నారు.

మిగతా 3లో

## బంగారు కార్మికుడు అదృశ్యం

### వన్ టౌన్ పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు.



అనంతపురం క్రైమ్, మేజర్ న్యూస్ : అనంతపురం నగరంలోని నీటిగంటి వీధిలో నివాసం ఉంటున్న అశోక్ (32) ఆత్రులో బంగారు పనిచేస్తూ ఉన్నాడు. శనివారం సాయంత్రం తాను బెంగళూరుకు వెళ్తున్నానని వ్యాపారం పని చూసుకుని తిరిగి వస్తానని చెప్పి ,కుటుంబ సభ్యులతో మాట్లాడి ఇంటి నుంచి బయలుదేరి వెళ్ళాడు. తర్వాత ఫోన్ స్విచ్ ఆఫ్ అయిపోయింది ఎన్నిసార్లు ఫోన్ చేసినా ఫోన్ తీయలేదు అశోక్ ఇంటికి రాకపోవడంతో కంగారుపడిన కుటుంబ సభ్యులు వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఎస్.ఐ శ్రీనివాసులు కేసు నమోదు చేసి విచారణ కొనసాగిస్తున్నట్లు తెలియజేశారు.

## కల్వర్టుపైకి దూసుకెళ్లిన బస్సు

▸▸ మొదటి పేజీ తరువాయి

తెలిపిన వివరాల మేరకు బెంగుళూరు నుండి వయా చెళ్లకెర, శెట్టూరు, బ్రహ్మసముద్రం, నాగిరెడ్డిపల్లి, కన్నేపల్లి, భూపసముద్రం, జుంజురాంపల్లి, కెంచానపల్లి, కాశీపురం, గుండ్లపల్లి మీదుగా బెలుగుప్ప కు వస్తున్న కేఏ06 సి 5031 నెంబర్ గల ఎస్ఆర్ జే ప్రైవేటు బస్సు మంగళవారం సాయంత్రం రోడ్డు ప్రమాదానికి గురైంది. కల్వర్టు దగ్గర ఎత్తుగా ఉండడాన్ని గమనించకుండా డ్రైవర్ బస్సు నడపడంతో ఒక్కసారిగా బస్సు కుదుపునకు గురై అదుపు తప్పి కుడివైపున కల్వర్టుపైకి దూసుకెళ్లినట్లు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. భూపసముద్రం బ్యాంకు పనులు చూసుకుని జుంజురాంపల్లికి బయలుదేరిన మంగలి లక్ష్మి, అంజినయ్య అనే ఇద్దరు ప్రయాణీకులు మాత్రం బస్సులో ఉన్నట్లు తెలిపారు. వీరిద్దరు కూడా చిన్నపాటి గాయాలతో ప్రమాదం నుండి బయటపడినట్లు తెలిపారు. డ్రైవర్ కు కూడా ఎలాంటి గాయాలు కాలేదన్నారు. ఆ సమయంలో ఎదురుగా ఎలాంటి వాహనాలు గాని, పాదచారులు గాని రాక పోవడం, బస్సు లో ఉన్న వారికి గాని ఎలాంటి ప్రాణ నష్టం జరగక పోవడంతో గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు.

## అనంతలో దారుణ హత్య.

**అనంతపురం నగరంలోని బళ్లారి బైపాస్ రోడ్డులో ఉన్న అన్న క్యాంటీన్ వద్ద గార్లదిన్నె, మండలం కోటంక కు చెందిన చిదానంద,ను బండరాయితో మోది చంపిన గుర్తు తెలియని వ్యక్తులు, నాలుగో పట్టణ పోలీసులు కేసు నమోదు విచారణ.**



అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అనంతపురం నగరంలోని బళ్లారి బైపాస్ సర్కిల్ వద్ద ,అన్న క్యాంటీన్ సమీపంలో కోటంక కు చెందిన, చిదానంద 32.ను నేడు తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తులు బండరాయితో తలపై గట్టిగా మోది హత్య చేశారు. హత్య జరిగిన ప్రదేశంలో బండరాయితో కొట్టి చంపినట్లు ఆనవాళ్లు ఉన్నాయి. స్థానికుల సమాచారంతో డీఎస్పి సిఐలు, సంఘటన స్థలానికి చేరుకుని పూర్తిస్థాయిలో విచారణ చేపట్టారు, చిదానందకు 9 సంవత్సరాల క్రితం వివాహమైందని భార్యతో తరచూ గొడవ పడుతూ ఉండటం వల్ల సంవత్సరం క్రితం భార్య విష ద్రావణం తాగి చనిపోయిందని బంధువులు తెలియజేశారు. భార్య చనిపోయిన కేసులో అత్తమామల ఫిర్యాదుతో జైలుకు కూడా వెళ్లి వచ్చాడు చిదానంద. అతడి తల్లి, అతడి తమ్ముడు .తర్వాత చాలా సార్లు తనకు పిల్లనిచ్చిన మామ నీ అంత చూస్తానని చాలాసార్లు బెదిరించినట్లు బంధువులు, చిదానంద, రక్తసంబంధీకులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు .గత కొన్ని రోజులుగా చిదానంద, మద్యం సేవిస్తూ బళ్లారి బైపాస్ రోడ్ లో గొడవ పడుతూ ఉన్నాడని, గొడవ ముదిరి మద్యం బాబులు, కోపంతో చంపి ఉండొచ్చని మరోవైపు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. నాలుగవ పట్టణ పోలీసులు పూర్తిస్థాయిలో విచారణ కొనసాగిస్తున్నట్లు తెలియజేశారు

## అనారోగ్య సమస్యతో విద్యుత్ జూనియర్ లైన్మెన్ ఆత్మహత్య



పరిగి మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కాలువపల్లి గ్రామానికి చెందిన మురళీకృష్ణ (53) ఎలక్ట్రికల్ జూనియర్ లైన్మెన్ గా హిందూపురం ఏపీఎస్పీడీసీఎల్ డిపార్ట్మెంట్లో విధులు నిర్వహిస్తున్నారు ఐదు సంవత్సరాల నుంచి కిడ్నీ సమస్యతో బాధపడుతూ సోమవారం రాత్రి ఇంటిలో ఉరివేసుకొని చనిపోయారు మృత్యునికి భార్య నాగరత్నమ్మ కుమారుడు కూతురు ఉన్నారు. కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని హిందూపురం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించమని ఎస్సై రంగడు యాదవ్ తెలిపారు .

## కేజీబీవీ పాఠశాలను తనిఖీ చేసిన ఎంపీపీ, ఎంఈఓ

### విద్యార్థినులతో కలిసి భోజనం చేసిన ఎంఈఓ, ఎంపీపీ, నాయకులు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండలంలోని స్థానిక కేజీబీవీ పాఠశాలను మండలం ఎంపీపీ సి. పెద్దన్న, టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున, ఎంఈఓ 2 హరికృష్ణ మంగళవారం తనిఖీ చేశారు. అనంతరం ఎంపీపీ, నాయకులు మాట్లాడుతూ ముఖ్యంగా కేజీబీవీ పాఠశాలలు, కార్పొరేటర్ పాఠశాల దీటుగా ఉన్నాయని కార్పొరేట్ పాఠశాలల్లో ఏవిధంగా అయితే సౌకర్యాలు ఉన్నాయో అదేవిధంగా ఈ పాఠశాలలో కూడా ఉన్నాయని, గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం విద్యార్థులకు సన్నబియ్యం అందిస్తామని చెప్పి అందించలేకపోయారని, కానీ టిడిపి ప్రభుత్వం చెప్పకపోయినా మంత్రి లోకేష్ సన్నబియ్యం అందించారని, విద్యార్థులు మంచి పౌష్టికాహారం తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారని, గత సంవత్సరం కేజీబీవీ పాఠశాల నందు విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారని, అంతేకాక పాఠశాలకు ఏమైనా సదుపాయాలు కావాలన్నా ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ చొరవతో సదుపాయాలు కల్పిస్తామని, పాఠశాలకు ఎంపీపీ నిధులతో పంచాయితీ తాగునీటి సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకున్నా మన్నారు. అలాగే ఎంఈఓ మాట్లాడుతూ మండలంలో మధ్యాహ్న భోజనం పథకం 46పాఠశాలలో జరుగుతుందని మంచి పోషకాలతో కూడిన సన్నబియ్యాన్ని ప్రభుత్వం అందిస్తోందని, అలాగే సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా కిట్లను ఇప్పటికే పాఠశాలకు అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పెద్దన్న, టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున, ఎంఈఓ హరికృష్ణ, ఎస్ఓ నాగరత్నబాయి, ఉపాధ్యాయురాలు ధనలక్ష్మి, ఫరీదా, సువర్ణ, భాగ్యమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

## సమాజంలో హింస, అరాచకాన్ని ప్రోత్సహిస్తే పుట్టగతులుండవ్

### వైయస్ జగన్ రాక్షస క్రీడపై జనసైనికుల మండిపాటు




ఉరవకొండ, మేజర్ న్యూస్ : మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ పరామర్శ, పర్యటనల పేరుతో రాష్ట్రంలో రాక్షసక్రీడను ప్రదర్శిస్తే భవిష్యత్తులో రాజకీయంగా తనకు పుట్టగతులుండవ్ అని ఉరవకొండ జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ గౌతం కుమార్ ఫైర్ అయ్యారు. మంగళవారం స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో జనసైనికులతో కలిసి గౌతమ్ కుమార్ విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ హింస, అరాచకాన్ని సృష్టించాలనే కుటిల ప్రయత్నాలపై ఆయన మండిపడ్డారు. ఇటీవల వైయస్ జగన్ పర్యటనలో తమ కార్యకర్తలు రప్పా, రప్పా నరికేస్తామని ఫ్లకార్డులు ప్రదర్శించడం, తమరు అలాంటి చర్యలను సమర్థించి, ప్రోత్సహించడంలో తమ ఉద్దేశ్యమేమని ఆయన ప్రశ్నించారు. పర్యటనలో భాగంగా తమ కార్యకర్త సింగయ్య కాన్వాయ్ కారు కింద పడి చనిపోతే తమరు పట్టించుకోకుండా బల ప్రదర్శన కొనసాగించడం ఏమిటని నిలదీశారు. కనీసం బాధితున్ని ఆసుపత్రికి తరలించాలన్న ఇంకిత జ్ఞానం తమకు లేకపోవడం దురదృష్టకరమని తెలిపారు. ఉరవకొండ మండల కన్వీనర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వైయస్ జగన్, పార్టీ నాయకులు జీర్ణించుకోవడంలేదని ఆక్రోషంతో వ్యక్తం చేశారు. విడపనకల్ పార్టీ మండల కన్వీనర్ తలారి గోపాల్ మాట్లాడుతూ తన రాజకీయ లబ్ది కోసం సొంత తల్లిని, చెల్లిని పక్కన పెట్టిన చరిత్ర వైఎస్ జగన్ కే దక్కుతుందని విమర్శించారు. వజ్రకరూరు మండల కన్వీనర్ అచ్చనాల కేశవ్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రిగా వైయస్ జగన్ రౌడీ మూకలను ప్రోత్సహించే విధంగా మాట్లాడడం ఏమిటని ప్రజలు తమ చర్యలను అసహ్యించుకుంటున్నారని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడంతో పాటు, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నట్లు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జన సైనికులు బోయ దేవేంద్ర, ధనుంజయ, మణికుమార్, అనిల్, వంశీ, రఘు, అభి తదితరులు పాల్గొన్నారు.

## నూతన తహసిల్దార్ను సన్మానించిన తెదేపా సీనియర్ నాయకుడు కల్యం తిప్పేస్వామి



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : హీరేహాళ్ మండల నూతన తాసిల్దార్ గా బాధ్యతలు చేపట్టిన ఎస్. శ్రీనివాసులు ను కల్యం తెదేపా సీనియర్ నాయకుడు, మాజీ మండల కార్యదర్శి కల్యం తిప్పేస్వామి, తెదేపా నాయకులు డీలర్ బంక్ పరమేశ్వర, మాజీ సర్పంచ్ పరమేశ్వర, తాసిల్దార్ను, ఆర్ఐ సాయి కృష్ణ వంశీ ని కలిసి పూలమాలతో శాలువాతో ఘనంగా సత్కరించారు.. అనంతరం తిప్పేస్వామి మాట్లాడుతూ తమ గ్రామంలో ఉండే రెవిన్యూ సమస్యలను దురద గతిన పరిష్కరించాలని తాసిల్దారును కోరారు.. ఈ కార్యక్రమంలో నాయకులు హనుమేష్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## బెలుగుప్ప ఇంచార్జ్ పశు వైద్యుడిగా డా. పి మంజునాథ్



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : బెలుగుప్ప ఇంచార్జ్ పశు వైద్యాధికారిగా డాక్టర్ మంజునాథ్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో బెలుగుప్పలో పని చేస్తున్న పశువైద్యాధికారి డాక్టర్ రమేష్ పెద్దవడుగూరు కి బదిలీపై వెళ్లారు. బదిలీపై వెళ్లిన పశువైద్యాధికారి డాక్టర్ రమేష్ ను బెలుగుప్ప గ్రామ గొర్రెల కాపరులు బోయ రాజు, కంచరాముడు, దేవేంద్ర, వంశీ, పాడి రైతు ఎర్రగుడి శివరామకృష్ణ సన్మానించారు. మరియు ఇన్చార్జ్ డాక్టర్ మంజునాథ్ ని కూడా రైతులు స్వాగతం పలికారు. పశు వైద్యాధికారి డాక్టర్ మంజునాథ్ మొబైల్ నెంబర్ 7702782183.

## మా భూమిని ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తున్నారు న్యాయం చేయండి

### - డిఆర్ఓకు దళిత సంఘాలతో కలిసి బాధితుల విజ్ఞప్తి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: వారసత్వంగా వచ్చిన భూమిని కొందరు దౌర్జన్యంగా ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తున్నారని, మాకు న్యాయం చేయాలని డి .హీరేహాల్ మండలంలోని మురిడి గ్రామానికి చెందిన బసవరాజు లక్ష్మక్క కొడుకు డి పెద్ద గంగన్న, బసవరాజు దుర్గమ్మ కొడుకు ఏం చిన్న గంగన్న, ఎం రాములు దళిత సంఘాల నాయకులు మధు ప్రసాద్ తో కలిసి సోమవారం జిల్లా కలెక్టరేట్లో డిఆర్ఓ మాలోలాను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ మాదిగ కులానికి చెందిన నిరుపేదలైన మేము ఉల్లికల్లు గ్రామంలో సర్వే నెం.235-బిలో6-01 ఎకరాలు, సర్వే నంబరు 256- బిలో 3-55 సెంట్లు మొత్తం, 9-56 సెంట్ల భూమిలో మా తాతల నుంచి వర్షాధారం కింద పంటలు సాగు చేసుకుంటూ వస్తున్నామన్నారు. అయితే ఇటీవల ఈ స్థలాన్ని మాదంటూ కొందరు దౌర్జన్యం చేస్తున్నారని, మీకు దిక్కు వచ్చిన చోట చెప్పుకోండి అని బెదిరిస్తున్నారని, ఈ విషయంపై విచారణ జరిపి మాకు న్యాయం చేయాలని డిఆర్ఓ ను కోరారు.

## ఇప్పేరు,అంతరగంగ గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం..



కూడేరు మేజర్ న్యూస్: కూడేరు మండల పరిధిలోని ఇప్పేరు, అంతరగంగ గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా రైతులతో మండల వ్యవసాయ అధికారి రైతులకు తగు సూచనలు జాగ్రత్తలు తెలియజేశారు. ఇందులోభాగంగా రైతు వేరుశెనగ సాగుచేసిన భూములను రైతు పొలంలో పరిశీలించడం జరిగింది,పంట సాగు చేసుకునే ముందు విత్తన శుద్ధి గురించి,కలుపు యాజమాన్యం గురించి కాలానుగుణంగా వచ్చు వ్యాధుల గురించి రైతులకు అవగాహన కల్పించడం జరిగినది, ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి శుభకర్ , ఉద్యాన శాఖ అధికారి యామిని, గ్రామ రైతు సేవా కేంద్ర సిబ్బంది, అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ ప్రతినిధి ఏరిస్వామి రైతులు ఈ కార్యక్రమం నందు పాల్గొనడం జరిగింది.




# మండల డీలర్ల సంఘం అధ్యక్ష పదవి కోసం పోటీపడిన టిడిపి నాయకులు

### సతుల స్థానంలో పతులను సమావేశంనకు ఆహ్వానించిన రెవెన్యూ అధికారులు

శింగనమల, మేజర్ న్యూస్ : శింగనమల మండల కేంద్రంలోని తహాశీల్దార్ కార్యాలయ సమావేశ మందిరంలో డీలర్ల సంఘం అధ్యక్షులు,ఉపాధ్యాక్ష పదవుల కోసం తహాశీల్దార్ శేషా రెడ్డి,డిప్యూటీ తహాశీల్దార్ సూర్య ప్రతాప్ యాదవ్, సీయస్ డీటీ చంద్రకళ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. శింగనమల మండల డీలర్ల సంఘం అధ్యక్ష పదవి కోసం టిడిపికి నాయకులు తీవ్రంగా పోటీ పడడం జరిగింది.ముందుగా డీలర్ల సమస్యలు వాటి పరిష్కార చర్యలపై చర్చించడం జరిగింది. అనంతరం మండల డీలర్ల సంఘం అధ్యక్ష, ఉపాధ్యాక్ష పదవుల ఏంపికను చేపడుతున్నట్లు తెలియజేశారు. అధ్యక్ష పదవి కోసం శింగనమల మసూద్ వలి,బండమీదపల్లి చెన్నయ్య పోటీలో నిలిచారు. ఈ పదవి కోసం డీలర్లు, టిడిపి నాయ కులు రెండు వర్గాలుగా విడిపోయి వాదించుకోవడం జరిగింది. టిడిపి నాయకులు తమ వర్గానికి అధ్యక్ష పదవి కావాలంటే కాదు తమ వర్గానిక అధ్యక్ష పదవి కావాలంటూ రెవెన్యూ అధికారులు, పోలీసుల ఏదుటనే బాహిబాహికి దిగారు.దీంతో అక్కడే వున్న ఏస్ఐ విజయ్ కుమార్ వెంటనే స్పందించి అక్కడున్న వారందరిని బయటకు పంపించి గొడవను సద్దుమంచడం జరిగింది. బెడిసికొట్టిన రెవెన్యూ అధికారుల వ్యూహం... రెవెన్యూ అధికారులు మహిళలు డీలర్లుగా వున్న కూడా సతుల స్థానంలో పతులను సమావేశంనకు ఆహ్వానించడంతో పాటు డీలర్లు కాని వారిని కూడా సమావేశ మందిరంలో వుంచడం వారందరి సమక్షంలోని డీలర్ల సంఘం అధ్యక్ష, ఉపాధ్యాక్షులను ఏంపిక చేయడానికి ప్రయత్నించారు. దీంతో అక్కడ ఒక్కసారిగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది.కనీసం మీడియాకు కూడా సమాచారం అందించకుండానే గుట్టుచప్పుడు కాకుండా తతంగం పూర్తి చేయాలనుకున్న వారి వ్యూహం కాస్తా బెడిసికొట్టినట్లయింది.చివరకు ఎన్నిక వాయిదా పడడంతో వారంతా అక్కడి నుండి వెళ్లిపోవడం జరిగింది.డీలర్ల సంఘం అధ్యక్షులు,ఉపాధ్యాక్షుల ఏంపిక విషయం కాస్తా జిల్లా అధికారులు,ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ లతో చర్చించి తదుపరి తేదీని డీలర్లకు తెలియజేస్తామని రెవెన్యూ అధికారులు ప్రకటించడం జరిగింది.

# రామసాగరం గ్రామంలో దొంగల బీభత్సం

### మహిళను కత్తితో బెదిరించి 9 తులాలు బంగారం, రూ.96వేల నగదు ఎత్తుకెళ్లిన దుండగులు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని రామసాగరం గ్రామంలో దొంగలు ఒక ఇంటిలోకి చొరబడి మహిళను కత్తితో బెదిరించి బంగారు నగదు ఎత్తుకెళ్లిన సంఘటన సోమవారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు రామసాగరం గ్రామ సమీపంలో తోటలో ఉన్న ఇంటిలో నివసిస్తున్న బాధితురాలు లక్ష్మీదేవి కుమారుడు శ్రీనాథ్ రెడ్డి ఇద్దరు నివాసం ఉంటున్నారు. ఇంటిలో కాయగూరలు లేకపోవడంతో గ్రామంలోకి కుమారుడు శ్రీనాథ్ తేవడానికి వెళ్లాడని, సుమారు రాత్రి 7:45 సమయంలో ఇంటిలో ఒంటరిగా ఉన్న మహిళను గుర్తు తెలియని ముగ్గురు దుండగులు ఇంటిలోకి చొరబడి మహిళను కిందకు పడదోసి నోటిలో బట్టలు పెట్టి కత్తి చూపించి నిన్ను చంపేస్తామని బెదిరించి మెడలోని బంగారు గొలుసు, చేతికున్న 4 బంగారు గాజులు మొత్తంగా 9తులాలు బంగారు, నగదు 96 వేల రూపాయలు దొంగిలించుకుని పారిపోయారని దొంగలించబడిన మొత్తం రూ.3,66,000ల విలువ ఉంటుందని, ఈ సంఘటనపై పోలీస్ స్టేషన్లో బాధితురాలు లక్ష్మీదేవి ఫిర్యాదు చేయడంతో ఈ సంఘటనపై డిఎస్పి శ్రీనివాసులు, ట్రైనీ డిఎస్పి అస్రఫ్ అలీ, సిఐ లు మహానంది, ప్రవీణ్ కుమార్ ఎస్సైలు శివ, ఖాజా హుస్సేన్, నాగ స్వామి, వెంకటస్వామి, సంఘటన స్థలాన్ని చేరుకొని సంఘటన స్థలాన్ని పరిశీలించి, బాధితురాలతో వివరాలు సేకరించడం జరిగింది. క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ వారు సంఘటన స్థలాన్ని తనిఖీ చేయడం జరిగింది. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శివ తెలిపారు.



# కూటమి ప్రభుత్వంలో కస్తూరిబాలకు కొత్త వెలుగులు

▸▸ మొదటి పేజీ తరువాయి

నిర్మాణాల కోసం ఒక్కొక్క పాఠశాలకు 1కోటి 25లక్షలు చొప్పున నిధులు మంజూరు చేశారన్నారు. ఈ అదనపు భవనాల నిర్మాణం త్వరలోనే ప్రారంభమవుతుందన్నారు. ఈ ప్రభుత్వం పేదల చదువుల విషయంలో ఎక్కడా ఖర్చుకు వెనుకడుగు వేయలేదన్నారు. రాష్ట్రం ఆర్థికంగా కష్టాల్లో ఉన్నప్పటికీ తల్లికి వందనం పథకానికి వేల కోట్లు ఖర్చు చేస్తోందన్నారు. ప్రస్తుతం మారు మూల ప్రాంతాల్లో కూడా విద్యాలయాల్ని కూడా అభివృద్ధి చేస్తున్నట్టు ఎమ్మెల్యే సునీత చెప్పారు.

# సీడీపీఓలు పని తీరు మార్చుకోవాలి

▸▸ మొదటి పేజీ తరువాయి

సమాచారం మేరకు ప్రతి నెలా 10న పీడీ కార్యాలయంలో సీడీపీఓల సమావేశం ఏర్పాటు చేసి, ఏ నెలకా నెల ప్రగతిపై సమీక్షిస్తామని ప్రకటించారు. సమావేశంలో సీనియర్ అసిస్టెంట్లు ధనలక్ష్మి, బాబా నూరుద్దీన్, ఈఓ ఖాజీ రఫీమున్నీసా, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్‌కు రూపాయి డాక్టర్ ఆధ్వర్యంలో పరికరాల వితరణ



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం ప్రెస్‌క్లబ్‌లో పాత్రికేయ సమావేశాలు నిర్వహించ డానికి ఇటీవల కాలంలో శ్రవణ యంత్ర పరికరాలు సక్రమంగా పనిచేయక పోవడంతో సమావేశాల కు ఆటంకం ఏర్పడుతోంది. ఈ విషయాన్ని పాత్రికేయలు రూపాయి డాక్టర్‌గా రాయలసీమ ప్రాంతంలో సుపరిచితుడైన డాక్టర్ చామల వెంకట అనిల్ ప్రసాద్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. తక్షణమే స్పందించి దాదాపు 16వేల రూపాయల వెచ్చించి పాత్రికేయ సమావేశాలు నిర్వహించడానికి అవసరమైన ఎలక్ట్రానిక్ పరికరాలను మంగళవారం స్వయంగా ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు ఆజాద్, సెక్రెటరీ భాస్కర్ రెడ్డి చేతికి అందజేశారు. ఈ సందర్భంగా రూపాయి డాక్టర్ అనిల్ మాట్లాడుతూ.. జర్నలిజం అనేది నిత్యం ఒత్తిళ్ళతో కూడుకున్న సామాజిక సేవ వంటిదని అభిప్రాయం వ్యక్తం చేశారు. జర్నలిస్టుల కోసం మధుమేహ వ్యాధి నిరోధక చికిత్సను అందించడానికి తాను సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. అందుకోసం ప్రెస్‌క్లబ్‌లో ఒకరోజు ఉచిత వైద్య శిబిరం కూడా ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఉమ్మడి అనంతరం జిల్లా వ్యాప్తంగా ఉన్న పాత్రికేయులందరూ ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ ట్రెజరర్ వీరశేఖర్ రెడ్డి, సీనియర్ పాత్రికేయులు జంబుల రమేష్ రెడ్డి, కుంచెపు భాస్కర్, భీమరాజు, యనుముల కుల్లాయప్ప, సి.హరికృష్ణ, మల్లికార్జున, సుధీర్, పాల్గొన్నారు.

# ప్రజల అభ్యున్నతి కోసమే ప్రభుత్వం పనిచేస్తుంది

▸▸ మొదటి పేజీ తరువాయి

కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజా సంక్షేమమే ధ్యేయంగా, గ్రామ అభివృద్ధి లక్ష్యంగా అధికారులు, ప్రజాప్రతినిధులు పనిచేస్తున్నారని తెలిపారు. గ్రామ సభల్లో ప్రజల సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించడం జరుగుతుందన్నారు. దీంతో ప్రజలు ఎటువంటి సమస్యలు లేకుండా సంతోషంగా ఉన్నారని రాబోయే రోజులలో ప్రజల సమస్యలను పూర్తిగా పరిష్కరించేందుకు ప్రత్యేకచర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గ్రామ అభివృద్ధిలో అధికారులతో పాటు ప్రజలు కూడా బాధ్యత వహించి భాగస్వాములు కావాలన్నారు. అనంతరం గ్రామంలో నెలకొన్న పలు సమస్యలు, ప్రజా సమస్యలు ఆయన దృష్టికి తీసుకురావడంతో వెనువెంటనే పరిష్కరించాలని అధికారుల కు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పెద్దపప్పూరు మండల అధికారులు, సచివాలయ అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సీసీ రోడ్లు ఏర్పాటు చేయాలని సచివాలయంలో వినతి అందించిన సిపిఎం నాయకులు



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలంలోని ఎం. హనుమాపురం గ్రామంలో ఎస్సి కాలనీలో సీసీ రోడ్డు ఏర్పాటు చేయాలని సిపిఎం పార్టీ మండల కార్యవర్గ సభ్యులు ఎం. మల్లికార్జున అన్నారు. మంగళవారం గ్రామంలో హనుమాపురం సచివాలయంలో వినతి పత్రం అందించడం జరిగింది. గ్రామంలో అంబేద్కర్ కాలనీలో గత 20 సంవత్సరాలుగా రోడ్లు లేక ఇక్కడ నివాసం ఉన్న ప్రజలు అనారోగ్యం వల్ల దోమల బెడద ఎక్కువగా ఉండి అనారోగ్యానికి గురి అవుతున్నారు. గతంలో ఎన్నోసార్లు ప్రభుత్వ అధికారులకు విన్నవించుకున్న గతంలో ప్రభుత్వ అధికారులకు అర్జీలు సమర్పించుకున్న కూడా పట్టించుకోవడం లేదు అని వాపోయారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏం. హనుమంత్, చిదానంద, పాల్గొన్నారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసం - డీఆర్ఎం



గుత్తి, మేజర్ న్యూస్ : క్రీడలతో మానసిక ఉల్లాసం ఉంటుందని గుంతకల్లు రైల్వే డివిజనల్ మేనేజర్ చంద్రశేఖర్ గుప్తా అన్నారు. గుత్తి ఆర్ యస్ లో నూతనంగా నిర్మించిన టెన్నిస్ కోర్టును మంగళవారం డీ ఆర్ ఎం ప్రారంబించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రైల్వే ఉద్యోగులు కార్మికులకు క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు ప్రశాంతతను కల్గిస్తుందన్నారు. అనంతరం గుత్తి కోటలోని ఉన్నత పాఠశాలలో వెబ్ టెక్ సొల్యూషన్స్ అద్వర్యంలో ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్ ను ప్రారంభించారు. మొత్తం 30కంప్యూటలతో ల్యాబ్ ప్రారంబించినల్లు తెలిపారు. అనంతరం డీఆర్ఎం మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో కంప్యూటర్ పరిజ్ఞానం ఎంతో అవసరం అన్నారు విద్యార్థులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాద్యాయులు సుభాన్, సీనియర్ డీ ఎం ప్రమోద్, రైల్వే ఇన్ స్టిట్యూ ట్ చైర్మన్ చంద్ర, రైల్వే ఉద్యోగుల తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మరింత చేరువగా ప్రభుత్వ వైద్యం...మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రోహిత్

### గర్భిణీ మహిళలకు ప్రత్యేక వైద్య సదుపాయాలు



శింగనమల,మేజర్ న్యూస్ : ప్రభుత్వ వైద్యాన్ని ప్రజలకు మరింత చేరువ చేసేలా సీహెచ్ సీ వైద్యబృందం ఆధ్వర్యంలో తగు కృషి చేస్తున్నామని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రోహిత్ తెలియజేశారు.శింగనమల మండల కేంద్రంలోని ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు మరియు వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందించే అవకాశం తమకు రావడం ఒక వరంలాగా భావిస్తున్నామని తెలియజేశారు.ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వ వైద్యశాలలో 24గంటలు వైద్యులు అందుబాటులో వుంటున్నారని తెలియజేశారు.శింగనమల మండల ప్రజలు కూడా 24 గంటల వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ప్రభుత్వ వైద్యశాలలో గర్భిణీ మహిళల కోసం ప్రత్యేక స్కానింగ్ సౌకర్యం ఏర్పాటు చేశామని తెలియజేశారు.గర్భిణీ మహిళలు డెలివరీలు ప్రభుత్వ వైద్యశాలలో జరిగేలా తగు చర్యలు తీసుకుంటున్నామని తెలియజేశారు. ప్రభుత్వ వైద్య సదుపాయాలల్లో ఎటువంటి సమస్యలు ఉన్న ప్రజలు తమ దృష్టికి తీసుకరావాలని తెలియజేశారు. ఈ సమావేశంలో గైనకాలజిస్ట్ డాక్టర్ చంద్రకళ,సర్జన్ డాక్టర్ ఆంజనేయులు నాయక్ , చిన్నపిల్లల వైద్యులు డాక్టర్ ప్రవీణ్ , వైద్యులు టిప్పు హుస్సేన్ ,రంగనాయకులు, పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

# విద్వేషం విధ్వంసమే జగన్ అజెండా..

## కార్యకర్తను కారుతో తొక్కించి చంపి కారు కూతలు కూస్తే ప్రజలు సహించరు

### జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి పత్తి చంద్రశేఖర్



**అనంతపురం విద్య మేజర్ న్యూస్** : విద్వేషం.. విధ్వంసమే జగన్మోహన్ రెడ్డి ఏకైక అజెండా. తన ప్రచార మోజులో తన కారుతో ఒక దళితుడు తలను తొక్కుకుంటూ నిర్దాక్షిణ్యంగా చంపి కారు కూతలు కూస్తే ఆంధ్రప్రదేశ్ ప్రజలు సహించే పరిస్థితుల్లో లేరని జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి పత్తి చంద్రశేఖర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సహజంగా మనం ప్రయాణం చేసే సమయంలో ఏ వాహనం ఢీకొన్న ప్రమాదంలో గాయపడ్డ వారిని మానవత దృక్పథంతో ఆసుపత్రికి తరలిస్తాం. అయితే మన దురదృష్టవశాత్తు మనకు మాజీ ముఖ్యమంత్రిగా పనిచేసిన జగన్ మోహన్ రెడ్డి మాత్రం తన కారు కింద పడి చనిపోయిన కార్యకర్తను ఆస్పత్రికి తరలించకపోగా కూటమి ప్రభుత్వంపై నేపం నెట్టే ప్రయత్నం చేయడం అతని దిగజారుడుతనానికి నిదర్శనం అన్నారు. ఈ కేసు విషయంలో చట్టం తన పని చేసుకుపోతుందని పత్తి చంద్రశేఖర్ అన్నారు.

# మహిళలకు ఆర్థిక స్వావలంబన, సాధికారితకు కూటమి ప్రభుత్వం కృషి

## ఉచిత కుట్టు మిషన్ శిక్షణ శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జేసీ



**తాడిపత్రి,మేజర్ న్యూస్:** మహిళలకు ఆర్థిక స్వావలంబన, సాధికారితకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఎమ్మెల్యే ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి తెలిపారు. పట్టణంలోని సంజీవ్ నగర్ మూడవ రోడ్డు నందు 250 మంది మహిళల ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని మంగళవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ముందుగా ఎమ్మెల్యేకు మహిళలు, అధికారులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కుటమి ప్రభుత్వం బీసీ కార్పొరేషన్ ద్వారా అందించే ఉచిత కుట్టు మిషన్ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని మహిళలను కోరారు. కుట్టు మిషన్ శిక్షణ పూర్తి చేసిన అనంతరం మహిళలకు ప్రభుత్వం కుట్టు మిషన్లను పంపిణీ చేస్తుంది అని చెప్పారు. మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, వార్డు కౌన్సిలర్ సుశీలమ్మ, మరియు ప్రజలు పాల్గొన్నారు.

# శివ బాలయోగి మహారాజ్ ఆశ్రమంలో మాస శివరాత్రి ప్రత్యేక పూజలు

## భక్తుల స్వహస్తాలతో అభిషేకాలు



**అనంతపురం విద్య మేజర్ న్యూస్** : అనంతపురం బెంగళూరు రోడ్డు లోని శ్రీ శివ బాలయోగి మహారాజ్ ఆశ్రమంలో వెలిసిన అనంతేశ్వర స్వామికి మంగళవారం మాస శివరాత్రి పురస్కరించుకొని సాయంత్రం ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల స్వహస్తాలతో శివలింగానికి అభిషేకాలు గావించారు. మహా మంగళహారతి అనంతరం భక్తులకు ఆలయ కమిటీ అధ్యక్షులు అరవింద, ఉపాధ్యక్షులు దేవరాజు ఆధ్వర్యంలో తీర్థప్రసాదాలను వినియోగించారు.



# వేరుశనగ సాగు, అంతర పంట ప్రయోజనాలపై... రైతులకు అవగాహన

## కొత్తకోట, మాలాపురం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం

**విడపనకల్లు, మేజర్ న్యూస్** : ఖరీఫ్ సీజన్ పంటల సాగులో భాగంగా అన్నదాతను లాభసాటి వ్యవసాయం వైపు మరల్చడానికి వారిలో వ్యవసాయ పద్ధతుల పట్ల విస్తృత అవగాహన కల్పిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి హెచ్ పెన్నయ్య తెలిపారు. మంగళవారం మండలంలోని కొత్తకోట, మాలాపురం గ్రామాల్లో ఏవో హెచ్ పెన్నయ్య ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులతో సమావేశమై ఖరీఫ్ లో వేరుశనగ సాగు, అంతర పంట ప్రయోజనాలు, విత్తన శుద్ధి పట్ల వారికి అవగాహన కల్పించారు. వేరుశనగ విత్తన శుద్ధి అంటే విత్తనాలను తెగుళ్ళు, వ్యాధులనుంచి రక్షించేందుకు అవసరమైన చికిత్స చేయడమేనని సూచించారు. ఇలాంటి చర్యలతో విత్తనానికి మొలకెత్తే సామర్థ్యం పెరగడంతో పాటు పంటను పటిష్టంగా ఉంచుతుందన్నారు. మొక్క ఎదుగుదలను మెరుగుపరుస్తుందని, ఉత్పత్తిని పెంచుతుందని తెలిపారు. రైతులకు విత్తన శుద్ధి విధానం, ఇందుకు ఉపయోగించే పదార్థాల పట్ల అవగాహన కల్పించారు. విత్తన శుద్ధిలో రైజోబియం వేరుశెనగ పంటకు నత్రజనిని అందిస్తే, పాస్ఫో బ్యాక్టీరియా నేలలోని భాస్వరాన్ని మొక్కలకు అందుబాటులోకి తెస్తుందని చెప్పారు. ట్రైకోడెర్మా ఇది ఒక శిలీంద్రం, ఇది తెగుళ్ల నుండి పంటకు రక్షణ కల్పిస్తుందని, కార్బండా జిమ్, లేదా థీరమ్ శిలీంద్ర నాశనులు, ఇవి విత్తనాలను శిలీంద్రాల నుండి కాపాడుతాయని అవగాహన కల్పించారు. క్లో పైరిపాస్ ఇది పురుగుమందు విత్తనాలను పురుగుల నుండి కాపాడుతుందని, సూడోమోనాస్ ఫ్లోరో సెన్స్ ఇది ఒక బ్యాక్టీరియా, తెగులు నుండి పంటను రక్షిస్తుందని తెలిపారు. అదేవిధంగా రైతులకు విత్తన శుద్ధి పై అవగాహన కల్పిస్తూ విత్తనాలను శుభ్రమైన ప్రదేశంలో పోసి, వాటిపై నీటిని చల్లాలని, తరువాత విత్తన శుద్ధికి ఉపయోగించే పదార్థాలను జోడించి బాగా కలపాలని సూచించారు. కలిపిన విత్తనాలను నీడలో ఆరబెట్టి తరువాత విత్తుకోవాలని గుర్తు చేశారు.

విత్తన శుద్ధికి ఉపయోగించే పదార్థాలను సరైన మోతాదులో వాడాలని, ఆ సమయంలో చేతి తొడుగులు, మాస్కులు ధరించాలని చెప్పారు. శుద్ధి చేసిన విత్తనాలను నేరుగా సూర్యరశ్మిలో ఆరబెట్టకూడదన్నారు. పొలం చుట్టూ రక్షణ పంటగా జొన్న నాలుగు వరసలు విత్తుకోవాలని, దీంతో పక్క పొలాల నుంచి పంటకు పురుగుల బెడద ఉండదని, అంతర పంటగా అలసంద విత్తుకుంటే మేలన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తకోట, మాలాపురం గ్రామ రైతులు పాల్గొన్నారు.

# పల్లె రఘునాథరెడ్డి.. బహిరంగ చర్చకు సిద్ధమా..

## నేడు ఉదయం 10 గంటలకు అంబేద్కర్ విగ్రహం వద్ద మేం సిద్ధం..

### ఎస్సీ జనసంఘం జాతీయ అధ్యక్షులు దాసగానిపల్లి కుళ్లాయప్ప

**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డిపై వస్తున్న ఆరోపణలు అవాస్తమని నిరూపించుకునేందుకు బహిరంగ చర్చకు రావాలని ఎస్సీ జనసంఘం జాతీయ అధ్యక్షులు దాసగానిపల్లి కుళ్లాయప్ప డిమాండ్ చేశారు. బుధవారం ఉదయం 10 గంటలకు నగరంలోని జిల్లాపరిషత్ ఎదురుగా ఉన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద బహిరంగ చర్చ జరపడానికి తాము సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. మంగళవారం ఆయన జిల్లా ఎస్పీ కార్యాలయ అడ్మిన్ అధికారిని కలిసి ప్రజాప్రతినిధి అయిన ముదిగుబ్బ ఎంపీపీ ఆదినారాయణ యాదవ్‌ను అనుచిత వ్యాఖ్యలు చేసిన గిరజన సంఘం నాయకులు శ్రీనివాస నాయక్‌పై చర్యలు తీసుకోవాలని



కోరుతూ ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, ముదిగుబ్బ ఎంపీపీ ఆదినారాయణ యాదవ్‌లు ఒకరికొకరు భూ వ్యవహారంపై ఆరోపణలు చేసుకుంటున్నార న్నారు. భూ కబ్జాలకు పాల్పడుతున్నది ఎంపీపీ ఆదినారాయణ యాదవ్ అని, అంతేకాకుండా ప్రజాప్రతినిధి అని చూడకుండా అనుచితంగా మాట్లాడిన గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస నాయక్.. నిజంగా మాజీ మంత్రి పల్లె రఘునా థరెడ్డి భూములు లాక్కోలేదంటే.. బహిరంగ చర్చకు పిలుచుకురావాలని సవాల్ విసిరారు. తాము ఎంపీపీ ఆదినారాయణ యాదవ్‌ను పిలుచుకుని వచ్చేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. కార్యక్రమంలో ఐఎంఎం అధ్యక్షులు మహబూబ్ బాషా, బీసీ సమన్వయ కమిటీ ఛైర్మన్ ఆదినారాయణ, కృష్ణమూర్తి, జంగమన్న తదితరులు పాల్గొన్నారు.

# సొంత మండలం నుంచి బదిలీ నిబంధన సడలించాలి

## గ్రామ సచివాలయాల జేఏసీ డిమాండ్

**ఉరవకొండ, మేజర్ న్యూస్** : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలం నుంచి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు అనేక రకాల సర్వేలు, ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ పథకాన్ని ఎంతో పారదర్శకంగా వంద శాతం పూర్తిచేసి ప్రభుత్వానికి తమ వంతు తోడ్పాటు అందిస్తే, గ్రామ సచివాలయ ఉద్యోగులను సొంత మండలంలో విధులు నిర్వర్తించకుండా బదిలీ చేయాలన్న నిబంధన తీసుకురావడం తమను ఎంతో బాధించిందని గ్రామ సచివాలయ ఉద్యోగుల జేఏసీ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ సచివాలయ ఉద్యోగులను సొంత మండలం నుంచి బదిలీ చేయాలన్న నిబంధనను సడలించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ మంగళవారం వారు నిరసన వ్యక్తం చేశారు. జేఏసీ ఆధ్వర్యంలో సంబంధిత వినతి పత్రాన్ని ఎంపీడీవో రవి ప్రసాద్ కు అందజేశారు. వార్డు సచివాలయ ఉద్యోగులకు సొంతవార్డులో కాకుండా ఇతర వార్డుల్లో బదిలీలకు సడలింపు ఇచ్చిందని, గ్రామ సచివాలయ ఉద్యోగుల పట్ల కఠిన వైఖరి ప్రదర్శించడం ఏమిటని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. హేతుబద్ధీకరణ, బదిలీల పట్ల ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగాంధ్ర కార్యక్రమాన్ని నెల



రోజులపాటు ఎంతో నిబద్ధతతో పూర్తి చేసినట్లు గుర్తు చేశారు. కొత్తగా వచ్చిన కూటమి ప్రభుత్వం తమ సమస్యలకు పరిష్కారం చూపుతోందని ఉద్యోగులు తమ పట్ల ఎంతో ఆత్మవిశ్వాసంతో ఉన్నట్లు చెప్పారు. అయితే జీవో నెంబర్ 5 పేర్కొన్న విధంగా బదిలీల ద్వారా హేతుబద్ధీకరణ అనే ప్రక్రియ చేపట్టడంతో క్షేత్రస్థాయిలో ఉద్యోగులు అనేక ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

ఒక కమిటీ నేతృత్వంలో హేతుబద్ధీకరణ చేపట్టి, అదేవిధంగా సొంత మండలం నుంచి బదిలీ చేయాలన్న నిబంధన ప్రభుత్వం విరమించుకోవాలని సచివాలయ ఉద్యోగుల జేఏసీ ప్రభుత్వాన్ని విన్నవిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగుల జేఏసీ షఫీ ఉల్లా, అహ్మద్, రేఖ,వన్నమ్మ, యుగంధర్, ఆశిర్ బాబు, షబానా బేగం, నాగమ్మ, నూరు భాష, మహబూబ్ బాషా, రాజేశ్వరి, వరలక్ష్మి, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల

## పాఠశాల ప్రిన్సిపాల్ గా అపర్ణ

**అమరాపురం మేజర్ న్యూస్ :**

మండల కేంద్రంలోని స్థానిక హల్కూరు ప్రభుత్వ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ గా అపర్ణ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న పద్మావతి బదిలీపై హిందూపురం వెళ్లినట్లు సమాచారం. గతంలో ఈ పాఠశాల నందు పనిచేసి ప్రస్తుతం కురుగుంట నుండి ఇక్కడికి బదిలీపై రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా ఆమె



మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో కూడి న విద్యను అభ్యసించేందుకు తన వంతు బాధ్యతగా వ్యవహరిస్తానని తెలిపారు. పాఠశాల సిబ్బంది ఆమెకు బొకేలు అందించి శాలువాతో సత్కరించి ఆమెకు స్వాగతం పలికారు.

## ఇచ్చిన మాట నిలుపుకోని
# అన్నదాన కమిటీ సభ్యులు..

**లేపాక్షి, మేజర్ న్యూస్ :** లేపాక్షిలో మహాశివరాత్రి ఉత్సవాలు అత్యంత విజయవంతంగా ముగిశాయి. ఈ ఉత్సవాల కు లేపాక్షి అన్నదాన కమిటీ సభ్యులు మూడు లక్షల రూపాయలు ఉత్సవాలకు ఇస్తామని ఆనాడు ప్రకటించారు. దీనిని గౌరవం గా భావించి ఆహ్వానించాము. అయితే ఇందులో శివపార్వతుల పూల పల్లకి ఒక లక్ష రూపాయలు, దుర్గా వీరభద్ర పాపినేశ్వర స్వాముల ధూప దీప నైవేద్యాలకు మరో రెండు లక్షల రూపాయలు ఇవ్వడం జరుగుతుందని వారే తెలిపారు. అయితే ఆహ్వాన పత్రిక తో పాటు వార్తాపత్రికలలో కూడా వారిచ్చే విరాళాన్ని తెలపడం జరిగింది. ఉత్సవాల సమయంలో ఒక లక్ష రూపాయలు అందజేశారు. మిగిలిన రెం డు లక్షలు వారంలో ఇస్తామని తెలిపారు. అయితే మూడు నెలలు గడుస్తున్న ఆ డబ్బు



అందడం లేదు అన్నదానం కమిటీ సభ్యులను నేను అడగగా ఇంతవరకు ఇవ్వకపోగా డబ్బులు ఇచ్చేది లేదని తెలుపుతున్నారు. నేను అడగక పోయినా విరాళం ఇస్తామని చెప్పిన వారు ఇలా మాట తప్పడం సిగ్గుచేటు దైవ కార్యక్రమాలలో కూడా ఇలాంటి వ్యక్తులు ఉండడం బాధాకరం. సొంత ఖర్చులు నాతో పెట్టించి తిరిగి నా పైనే నిందలు వేయడం మంచి పద్ధతి కాదని ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమానందన్ పేర్కొన్నారు. అన్న దాన కమిటీ సభ్యుల మాటలు విని ఎవరూ మోసపోకూ దదని ఆయన హెచ్చరించారు.

# రైతులకు భూ పరిహారం నిధులు మంజూరు చేయండి..

### జలవనరుల శాఖ మంత్రిని కోరిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె..

**పుట్టపర్తి, మేజర్ న్యూస్:** హంద్రీనీవా సుజల స్రవంతి ద్వారా 9 వ ప్యాకేజీలో ప్రధాన కాలువకు భూములు కోల్పోయిన పుట్టపర్తి ప్రాంతంలోని రైతులకు చెల్లించాల్సిన భూ పరిహారం త్వరగా మంజూరు చేసి ఆ రైతులను ఆదుకోవాలని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కు విన్నవించారు. విజయవాడలోని అమరావతి రాజధాని సచివాలయంలో మంగళవారం రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుని ఎమ్మెల్యే పల్లె సింధూరతో పాటు మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి లు కలిశారు. పుట్టపర్తి ప్రాంతంలో హంద్రీనీవా కాలువ కింద భూములు కోల్పోయిన రైతాంగ సమస్యలను ఎమ్మెల్యే పల్లె సింధూర ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు దృష్టికి తీసుకువచ్చారు. పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని కమ్మవారిపల్లి గ్రామంలో హంద్రీనీవా సుజల స్రవంతి 9వ ప్యాకేజీలో 2017వ సంవత్సరంలో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 374 సర్వే నెంబర్లలో కొంతమంది రైతుల భూమిని కాలువ నిర్మాణం కోసం తీసుకున్నప్పటికీ ఇప్పటివరకు వారికి ప్రభుత్వం నుంచి ఎలాంటి పరిహారం అందలేదని మంత్రి దృష్టికి తీసుకుపోయారు. ఇప్పటికీ 8సంవత్సరాలు కావస్తున్న ప్రభుత్వం నుంచి భూ పరిహారం చెల్లించలేదన్నారు. ఇదే సర్వే నెంబర్ 374 లో కొంతమంది రైతులకు ఒక ఎకరాకు 23 లక్షల చొప్పున పరిహారం మంజూరైనట్లు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ప్రధానంగా భూమి కోల్పోయిన రైతులు మున్నేని వెంకటనారాయణ, ముమ్మనేని రామ్మోహన్, మరికొంత మంది రైతులకు మాత్రం ఇప్పటివరకు పరిహారం చెల్లించలేదని వారికి ప్రభుత్వం నుంచి భూ



పరిహారం మంజూరయ్యేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ శాఖ మంత్రికి ఎమ్మెల్యే, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి విన్నవించారు. హంద్రీనీవా కాలువ జిల్లా కేంద్రమైన పుట్టపర్తికి కేవలం 500 మీటర్ల పరిధిలోనే ఉంటుందని ల్యాండ్ కాస్ట్ కూడా 2017 తో పోల్చుకుంటే ఇప్పుడు భూమి ధరలు బాగా పెరిగాయని కాబట్టి ఆ ప్రకారం ప్రభుత్వం పరిశీలించి సంబంధిత రైతులకు పరిహారం చెల్లించాలని మంత్రి నిమ్మల రామానాయుడు కు ఎమ్మెల్యే పల్లె సింధూర, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, తెలియజేశారు. జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర తీసుకొచ్చిన సమస్య అత్యంత ప్రధానమైనదిగా భావించి ప్రభుత్వం ఆ రైతాంగాన్ని తప్పకుండా ఆదుకునే ఉంటుందని మంత్రి హామీ ఇచ్చారు. హంద్రీ నీవా కాలువ కింద 9 వ ప్యాకేజీ లో రైతులకు ఇవ్వాల్సిన పెండింగ్ భూ పరిహారం పై జిల్లా అధికారులతో నివేదికలు తెప్పించుకొని తప్పకుండా వాటిపై పరిశీలిస్తామని త్వరలోనే ఆ రైతులకు న్యాయమైన పరిహారం అందించేలా న్యాయం చేస్తామని మంత్రి నిమ్మల రామానాయుడు ఎమ్మెల్యేకు హామీ ఇచ్చారు . ఇప్పటివరకు పరిహారం చెల్లించకపోవడానికి గల కారణాలను పరిశీలించి రైతులకు తగిన న్యాయం చేస్తామని మంత్రి భరోసా ఇచ్చారు.

## ధర్తీ ఆబా అభియాన్ పై అవగాహన ర్యాలీ



**తనకల్లు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ముల్ల వారిపల్లి గ్రామంలో మంగళ వారం ధర్తీ ఆబా అభియాన్ పై అవగాహన ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పురవీధులలో ర్యాలీ నిర్వహించి గిరిజన ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు అమలు, ప్రయోజనాలను వివరించారు. ముఖ్యంగా ఆరోగ్యం విద్య నైపుణ్య అభివృద్ధి జీవనోపాధి వంటి రంగాల్లో ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ట్రిపుల్ ఐటీకి ముగ్గురు విద్యార్థులు ఎంపిక

**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని జడ్పీ హై స్కూల్ పాఠశాల







నందు పదో తరగతిలో అత్యధిక మార్కులతో ఉత్తీర్ణత సాధించి, ట్రిపుల్ ఐటీ కి ముగ్గురు విద్యార్థులు ఎంపికైనట్లు ప్రధానో ఉపాధ్యాయులు శిరీష తెలిపారు. ట్రిపుల్ ఐటీ కి విద్యార్థులు భవ్య శ్రీ, దాదా పీర్, అంజిత్ కుమార్ ఎంపికైనట్లు తెలిపారు. వీరిలో భవ్యశ్రీ, అంజిత్ కుమార్ లు ఒంగోలు ట్రిపుల్ ఐటీ నందు, దాదా పీర్ కు ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీ నందు సీటు లభించినట్లు చెప్పారు. ట్రిపుల్ ఐటీ కి ముగ్గురు విద్యార్థులు ఎంపిక కావడం పై ఉపాధ్యాయ బృందం, పాఠశాల కమిటీ చైర్మన్ శ్రీనివాసులు వ్యక్తం చేస్తూ విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

## 'ఈడిగ' విద్యార్థుల ప్రతిభా పురస్కారాల వేడుకకు ఆహ్వానం



**హిందూపురం మేజర్ న్యూస్:** స్థానిక పట్టణంలోని ఆర్య ఈడిగ గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 2024-2025 విద్యాసంవత్సరం లో 10 వ తరగతి, 12 వ తరగతి నందు అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు జూలై 13 వ తేదీన ఈడిగ ప్యాలెస్ ఫంక్షన్ హాల్ నందు పురస్కారాలు అందజేయుట కు పాలకవర్గం ఆమోదించడమైనది. ఇందులో భాగంగా ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొనాలని సంఘం ప్రతినిధులు మంగళవారం ఆంధ్రప్రదేశ్ సచివాలయం నందు రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ని అలాగే విజయవాడ నగరంలో ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ ని , గౌడ కార్పొరేషన్ చైర్మన్ వెంకట గురుమూర్తి ని కలిసి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు శేఖర్ గౌడ్, సెక్రటరీ వినయ్ కుమార్, పబ్లిసిటీ సెక్రటరీ లక్ష్మీపతి జాయింట్ సెక్రటరీ , దేమకేతేపల్లి సర్పంచ్ తిరుమలేష్ పాల్గొనడం జరిగింది.

## టిడిపి సంస్థాగత ఎన్నికల పరిశీలకులుగా దేగల కృష్ణమూర్తి



**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండలం గుమ్మేపల్లి గ్రామానికి చెందిన జిల్లా టిడిపి పార్టీ అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి ని యాడికి మండల టిడిపి సంస్థాగత ఎన్నికల పరిశీలకునిగా పార్టీ అధిష్టానం నియమించింది. ఈ సందర్భంగా దేగల మాట్లాడుతూ తాడిపత్రి నియోజకవర్గం యాడికి మండల తెలుగుదేశం పార్టీ సంస్థాగత పరిశీలకునిగా నన్ను నియమించినందుకు సీఎం చంద్రబాబు, ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్,శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ లకు టిడిపి నాయకులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎన్టీఆర్ శుద్ధ జల ప్లాంట్ ఏర్పాటుకు స్థల పరిశీలన



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని సానేవారిపల్లిలో ప్రజల దాహార్తి తీర్చడానికి, ఆరోగ్య పరిరక్షణ నిమిత్తం నూతనంగా ఏర్పాటు చేయనున్న ఎన్టీఆర్ శుద్ధ జల ప్లాంట్ కు మంగళవారం ఆర్డబ్ల్యూఎస్ డి ఈ శాంతన్న, స్థానిక ప్రజాప్రతినిధులు అవసరమైన స్థల పరిశీలన చేశారు. గ్రామంలో సుమారు 500 మంది వరకు ప్రజలు నివసిస్తున్నారు. సక్రమంగా తాగునీరు అందకపోవడంతో గత్యంతరం లేని స్థితిలో వ్యవసాయ బా, బోర్ల పై ఆధార పడాల్సి వస్తోంది. కలుషిత నీటి కారణంగా ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారని, ఈ విషయాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులకు తెలపడంతో వారు గ్రామంలో ఎన్టీఆర్ శుద్ధ జల ప్లాంట్ ఏర్పాటుకు సుముఖత వ్యక్తం చేశారు. అందులో భాగంగా నేడు గ్రామంలో పలు ప్రాంతాలను పరిశీలించినట్లు తెలుగుదేశం నాయకులు గుత్తా సూర్యనారాయణ, కార్తీక్ తెలిపారు. తక్కువ ధరపై శుద్ధ జలం లభించడం వలన ప్రజల ఆరోగ్యం బాగుపడుతుంది వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ప్రసాద్, సచివాలయ ఇంజనీర్ తాజుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

## ట్రిపుల్ ఐటీకి ఎస్ఎస్ వైవిఎన్ పాఠశాల విద్యార్థిని ఎంపిక



**చిలమత్తూరు, మేజర్ న్యూస్ :** మండలం లో ఉత్తమ విద్యా బోధనలో అడుగులు వేస్తున్న ఎస్ ఎస్ వై వి ఎన్ విద్యాసంస్థకు మరో అరుదైన గౌరవం దక్కింది. పాఠశాలలో ఈ విద్యా సంవత్సరంలో పదో తరగతి పరీక్ష ఫలితాల్లో అత్యధిక మార్కులు విద్యార్థులు సాధిం చారు. ఫలితాలు మంచి ప్రతిభ కనబరిచిన నిరుపేద కుటుంబానికి చెందిన పి.ప్రీతి బాయి శ్రీకాకుళం జిల్లా ట్రిపుల్ ఐటి లో చోటు సంపాదించుకుంది. విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తున్న ఎస్ ఎస్ వై వి ఎన్ విద్యా సంస్థ కు విద్యార్థిని ప్రీతిబాయి మరో ఆణిముత్యం గా నిలిచింది. చిలమత్తూరు మండలం అంజలి తండాలో నిరుపేద కుటుంబానికి చెందిన విద్యార్థి ప్రీతి బాయి. ఆమెకు త్రిబుల్ ఐటీ లో సీటు రావడం పట్ల పాఠశాల కరస్పాండెంట్ భాస్కర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు తమ వంతు కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ భాస్కర్ రెడ్డి,ఉపాధ్యాయులు విద్యార్థిని ప్రీతిభాయిని అభినందించారు.

## పిహెచ్సిని తనిఖీ చేసిన జిల్లా వైద్యశాఖ అధికారి



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఫైరోజా బేగం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆవరణలో నూతనంగా నిర్మించిన బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్ భవనాన్ని పరిశీలించి, అందులో ఏర్పాటు చేస్తున్న వసతులను తెలుసు కున్నారు. స్థానిక పీహెచ్సీకి వైద్య సేవల కోసం వచ్చే రోగులకు అందుతున్న సేవలు సిబ్బంది నుంచి తెలుసుకున్నారు. అనంతరం స్థానిక ఎస్టీ కాలనీకి చెందిన హై రిస్క్ గర్భవతి వెంగ మ్మను మెరుగైన చికిత్స నిమిత్తం స్థానిక పిహెచ్సి సిబ్బంది కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి రెఫర్ చేయగా చికిత్స పొందుతూ ఆమె అక్కడి సిబ్బందికి సమాచారం ఇవ్వకుండా స్వగ్రామానికి వచ్చిన విషయాన్ని తెలుసుకున్న పైరోజా బేగం పోలీసుల సహకారంతో ఆమెను తిరుపతి ప్రభుత్వ మెటర్నరీ ఆసుపత్రి కి తరలించారు. నిరక్ష రాస్యత, మూఢనమ్మకాల వలన ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న సేవలను పొందకుండా వెంగమ్మ ఇంటికి రావడం జరిగిందని, తల్లి బిడ్డ ఆరోగ్య పరిరక్షణ పై ఆమెకు అవగాహన కల్పించి తిరుపతికి పంపినట్లు డాక్టర్ రాజేంద్ర తెలిపారు.

# బాల్యవివాహం చేస్తే ఐదేళ్లు జైలుశిక్ష, రూ.5 వేలు జరిమాన



**ధర్మవరంమేజర్ న్యూస్:** బాల్యవివాహాలు నిర్వహించే వారిపై ఐదేళు జైలుశిక్షతో పాటు రూ.5వేలు జరిమానా విధించడం జరుగుతుందని ఆర్డీఓ మహేశ్ తెలిపారు. స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో పొహిభిషన్ ఆఫ్ చైల్డ్ మ్యారేజ్పై మం గళవారం అదికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ..పిల్లల హక్కులను కాపాడం, బాల్యాన్ని అభివృద్ధి దిశగాకాపాడడం ముఖ్యఉద్దేశ్యంగా కేంద్రప్రభుత్వం 2006 సంవత్సరంలో పిల్లల వివాహ నిషేదచట్టం యాక్టు అమలులోకి తెచ్చిందన్నారు. ఈ చట్టం ప్రకారం బాలిక వయస్సు 18, బాలుర వయస్సు 21 ఏళ్లు నిండకముందే వివాహం జరగడం చట్టవిరుద్ధమన్నారు. ఈ చట్టానికి అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం 2023లో ఆంధ్రప్రదేశ్ పిల్లలు వివాహాలు నిషేద నిబంధనలును రూపొందించిం దన్నారు. జిల్లా, మండల సాయిలో బాల్యవివాహ నిరోధక అధికారిలను నియమిస్తా రన్నారు. బాల్యవివాహం జరిగే అవకాశం ఉన్నసమా చారం తెలియజేసే వ్యక్తుల పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు. అదేవిధంగా బాల్యవివాహాలు బలవంతంగా జరిపే వారిపై పోస్కో చట్టం కూడా వర్తించవచ్చన్నారు.

# బత్తలపల్లి సీపీఐ నూతన మండల కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

**- సత్యసాయి జిల్లా సీపీఐ కార్యదర్శి వేమయ్య యాదవ్ సమక్షంలో బండల వెంకటేశు ఎన్నిక**



**బత్తలపల్లి మేజర్ న్యూస్ :** బత్తలపల్లి మండల కేంద్రంలోని సీపీఐ పార్టీ కార్యాలయంలో సోమవారం సత్యసాయి జిల్లా సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ సమక్షంలో నూతన మండల కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలో మండల కార్యదర్శిగా బండల వెంకటేశు, సహాయ కార్యదర్శులుగా సన్న పెద్దన్న, సాకే ఓబులేసు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మండల కార్యదర్శి బండల వెంకటేశు మాట్లాడుతూ, సీపీఐ బత్తలపల్లి మండల కమిటీ లో తనకు తనపై నమ్మకంతో మరోసారి మండల కార్యదర్శిగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లా సీపీఐ కార్యదర్శి వేమయ్య యాదవ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. “ఈ ముఖ్యమైన బాధ్యతలను మాకు అప్పగిం చినందుకు, మాపై ఉంచిన నమ్మకానికి మేము పేద ప్రజల కోసం అహర్నిశలు కష్టపడి పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. జిల్లా, రాష్ట్ర, కేంద్ర నాయకుల పార్టీ సిద్ధాంతాల మార్గదర్శకత్వం, మద్దతు పార్టీని బలోపేతం చేస్తానన్నారు. పార్టీ ప్రతిష్టకు, ప్రజల సంక్షేమానికి జిల్లా కార్యదర్శి వేమయ్య చేస్తున్న నిరంతర కృషి మండల కమిటీకి ఎంతో స్ఫూర్తినిస్తుంది” అని ఆయన అన్నారు. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, మార్గదర్శకత్వంలో బత్తలపల్లి మండలంలోని పార్టీ కార్యకలాపాలను మరింత విస్తృతం చేయడానికి, ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేయడానికి కట్టుబడి ఉన్నామని వెంకటేశు పునరుద్ఘాటించారు. పార్టీ ఇచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, భారత కమ్యూనిస్టు పార్టీ ఆశయాలను, లక్ష్యాలను నెరవేర్చడానికి తమ వంతు కృషి చేస్తామని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సంఘం రాష్ట్ర కార్యదర్శి కాటమయ్య, వ్యవసాయ సంఘం జిల్లా కార్యదర్శి కమతం కాటమయ్య, సీపీఐ మండల నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అందరి సహకారంతోనే

## మండల ప్రధాన కార్యదర్శి పదవి

**ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన**

**ప్రధాన కార్యదర్శి ఆవుల ముత్యాలు**



**రామగిరి మేజర్ న్యూస్:** అందరి సహకారంతోనే మండల ప్రధాన కార్యదర్శి పదవిని అధిష్టించినందుకు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ పరిటాల శ్రీరామ్ కు రామగిరి మండలం నూతన టిడిపి ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన ఆవుల ముత్యాలు కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే రామగిరి మండలం లో ఉన్న ప్రతి తెలుగుదేశం పార్టీ నాయకులకు ,కుటుంబ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన టిడిపి ప్రధాన కార్యదర్శి ఆవుల ముత్యాలు మాట్లాడుతూ మండలంలో సామాన్య కార్యకర్తగా ఉన్న నాకు ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించారు . క్షేత్రస్థాయిలో టిడిపి బలోపేతానికి చిత్తశుద్ధితో కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. అలాగే భవిష్యత్తులో ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలాగా కృషి చేస్తాను అని తెలిపారు. మండల ప్రధాన కార్యదర్శిగా ఎంపిక కావడం మరింత బాధ్యతగా పనిచేస్తానని ఆయన తెలిపారు.

# హెడ్ నర్స్ వేధింపులతో

# కాంట్రాక్ట్ స్వీపర్ ఆత్మహత్యాయత్నం



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోజురోజుకు సిబ్బంది మధ్య దూరం పెరుగుతూ ఉండడంతో రచ్చకెక్కుతున్నారు. హెడ్ నర్స్ గా విధులు నిర్వహిస్తున్న మల్లమాంబ కొంతకాలంగా పనిచేస్తున్న కాంట్రాక్ట్ స్వీపర్ లక్ష్మీపై వేధిస్తుందడంతో పాటు దూషించడంతో ఆమె మనస్థాపానికి గురై నిద్ర మాత్రలు మింగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. దీంతో హెడ్ నర్స్ దూషించిందని మనస్థాపానికి గురై దొరికిన మాత్రలను మింగడంతో స్పృహ తప్పి పడిపోయింది. దీంతో వెంటనే సిబ్బంది గమనించి చికిత్సలు నిర్వహించారు. దీంతో ప్రాణాపాయం తప్పింది. అయితే ఔట్సోర్సింగ్ సిబ్బంది మరియు స్టాఫ్ నర్స్ సిబ్బంది మధ్య సఖ్యత లేకపోవడంతో రోజురోజుకు సమస్యలు పునరావృతం అవుతున్నాయి. జిల్లా ఉన్నతాధికారులకు కూడా గోరంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సమస్య తలనొప్పిగా మారింది. అయితే అవుట్సోర్సింగ్ సిబ్బంది కొంత ఆలస్యమైనా విధులకు రాలేదని ఉన్నతాధికారులకు తమపై లేనిపోని ఫిర్యాదులు చేస్తూ ఇబ్బందులు గురి చేస్తున్నారని వాపోతున్నారు.

# రైలు కిందపడి గుర్తుతెలియని వృద్ధుడు మృతి



అనంతపురం, మేజర్ న్యూస్, ప్రసన్నాయపల్లి జంగాలపల్లి రైల్వే స్టేషన్ల పరిధిలో రైలు కిందపడి గుర్తు తెలియని వృద్ధుడు మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. అతనికి ఎడమ కాలు పూర్తిగా లేదని, రెండు చేతులు కూడా అవిటితనంతో ఉన్నాయని పరీక్షించిన పోలీసులు తెలిపారు. గుర్తుతెలియని వ్యక్తి రైలు కిందపడి మృతి చెందినట్లుగా స్థానికులు గుర్తించి రైల్వే పోలీసులకు సమాచారాన్ని అందించగా సంఘటన స్థలాన్ని రైల్వే పోలీసులు పరిశీలించారు. దీంతో మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# బస్టాండ్ భవనంపై నుంచి దూకుతానంటూ..

**-ఆర్టీసీ డ్రైవర్ హల్ చల్**

**-వారించి కిందకు దింపిన ఆర్టీసీ సిబ్బంది**

**-ధర్మవరం బస్టాండ్‌లో ఘటన**

**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరం బస్టాండ్ భవనంపై నుంచి దూకుతానంటూ ఆర్టీసీ డ్రైవర్ హల్ చల్ చేసిన సంఘటన మంగళవారం ఉదయం జరిగింది. ప్రయాణికులు, ఆర్టీసీ సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం....ఆర్టీసీ బస్టాండ్‌లో మరుగుదొడ్ల నిర్వహణ పుల్లయ్యతో డ్రైవర్ఆది రూ.లక్ష అప్పుగాతీసుకున్నాడు. ఆ డబ్బు విషయంలో సోమవారం ఇరువురు గొడవపడి పరస్పర దాడులు చేసుకున్నారు. దీంతో పుల్లయ్యవన్ పోలీసు స్టేషన్‌లో ఆదిపై పిర్యాదు చేశాడు. దీంతో మంగళవారం ఉదయం డ్రైవర్ ఆది తనకు న్యాయం చేయాలంటూ బస్టాండ్ భవనంపై నుంచి తూకుతానంటూ హల్చల్ చేశారు. దీంతో అక్కడే ఉన్న ఆర్టీసీ సిబ్బంది అతన్ని వారించి కిందకు దిం చాడు. అనంతరం డిపో మేనేజర్ సత్యనారాయణ డ్రైవర్ను పిలిచి నీ వ్యక్తి గత విషయాలను ఆర్టీసీ సంస్థకు దిద్దడంఏమిటనీ, ఏవైనా ఉంటే ఆర్టీసీ బయటకు వెళ్లి మాట్లాడుకోవాలని మందలించారు. మరోసారి ఇలా చేస్తే చర్యలు తీసుకుంటామని డీఎం హెచ్చరించాడు.

# సకాలంలో పంటలు వేయండి..

**– అధిక దిగుబడులు సాధించండి.**



**తాడిమర్రి, మేజర్ న్యూస్** మండలంలోని పిన్నదరి. ఏక పాదంపల్లి గ్రామ ల్లో మం గళవారం పొలం పిస్తోంది కార్యక్ర మాన్ని నిర్వహించినట్లు వ్యవసాయ అధి కారి శేఖర్ నాయక్ తెలిపారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన దృష్ట్యా రైతులు తమ పొలాలను సాగుకు సిద్ధంగా చేసుకోవాలని కోరారు ఈ సందర్భంగా ప్రభుత్వం ఇచ్చే 40% సబ్సిడీ వేరు కాని వేరుశన కాయ లను 100% సాగుచేసి అధిక దిగుబడులను పొందాలని ఆయన కోరారు. కంది యాల్ ఆర్ జి-105.సిఆర్ జి-52రకం వస్తాయని వాటినే విత్తు కోవాలని కోరారు. అన్నదాత. ఇ కే వై సి. రైతులు చేయించుకోవాలని తద్వారా ప్రభుత్వ పథకాలకు వీలుగా ఉంటుందన్నారు, రైతులు సబ్సిడీ వేరుశనగ తీసుకొని దళారులకు అమ్ముకోవద్దు అని తెలిపారు/ప్రభుత్వ సబ్సిడీని పొందడానికి ఈకేవైసీ తప్పనిసరి అన్నారు. మిగులు భూములు రాగి పంటను సాగు చేయడం ద్వారా రైతుకు 4290 రూపాయల గిట్టుబాటు ధర లభిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు ధనుంజయ నాయుడు. పలువురు రైతులు పాల్గొన్నారు

# మెగా జాబ్ మేళా నిరుద్యోగులకు ఒక వరం

**- మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ.**



**మడకశిర,మేజర్ న్యూస్:** స్థానిక శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో గురువారం స్థానిక పట్టణంలోని మధుగిరి ప్రధాన రహదారి వద్ద ఉన్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద మెగా జాబ్ మేళా కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెదేపా మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మెగా జాబ్ మేళాకు వివిధ ప్రముఖ 28 కంపెనీలకు చెందిన ప్రతినిధులు హాజరవుతున్నారు. కావున ఈ సదా అవకాశాన్ని నియోజకవర్గ నిరుద్యోగ యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

# నేత్రదానంతో ఇద్దరికి కంటిచూపు ప్రదానం



**ధర్మవరంమేజర్ న్యూస్:** నేత్రదానంతో మరో ఇద్దరికి కంటిచూపు ప్రసాదించ విశ్వదీపాసేవాసం వ్యవస్థాపకుడు కోళ్లమొరం చం ద్రశేఖరరెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని శాంతి నగర్‌కు చెందిన పామిశెట్టి రామ క్రిష్ణ(70) మంగళవారం ప్రారంభించారు. దీంతో విశ్వదీపాసేవాసంఘం సభ్యులు మృ తుని కుటుం బసభ్యలకు నేత్రదానంపై అవగాహన కల్పించి వారి సహకారంతో జిల్లా అంధ త్వ నివారణ సంస్థ, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి డీవై కుళాయప్ప, కం టి రెట్రావైల్ సెంటర్ టెక్నీషియన్ రాఘవేంద్ర ఆప్తాల్మిక్ ఆఫీసర్ ఉరుకుందప్ప నేత్రాలను సేకరించారు. నేత్రదానానికి సహకరించిన మృతుని భార్య లునాగమ్మ,సావిత్రి, కుమారులు సురేశ్, రవి, కిరణ్, కుమార్తెలు నాగరత్న, మ జుల, అల్లుళ్లు ఆదినారాయణ, ఖమ్మంమాదవకు విశ్వదీపాసేవాసంఘం సభ్యులు కూతుళ్లు ఈ కార్యక్రమంలో పాల్గొ న్నారు. కార్యక్రమంలో సేవాసంఘం అధ్యకుడు రాజు లసురేశ్,ఉపాధ్యక్షులు చంద్ర శేఖరరెడ్డి, సభ్యులుజుజురురఘు, కేశవరెడ్డి, సభ్యు లు దనుంజయ, ప్రభాక ర్‌రెడ్డి,నాగ,వెంకటేశ్, నాగేశం ఉన్నారు.

# ఓటరు జాబితాలో చేరికలు, మార్పులపై సమావేశం



**ధర్మవరం మేజర్ న్యూస్:** ఓటరు జాబితాలో చేరికలు, మార్పులు,తొలగిం పులు ఇతర సమస్యలపై వివిధ రాజకీయ పార్టీల నాయకులతో మంగళవారం ఆర్డీఓ మహేశ్ సమావేశం నిర్వహించారు. దానికి తగ్గట్టుగా ఆర్డీ వివిధఓ ఆర్డీఓ మహేశ్ రాజకీయ నాయకులతో సమావేశం నిర్వహించిఓటరు జాబితాలో చేరికలు, మార్పులు, తొలగింపులు, ఇతరసమస్యలపై చర్చించారు. ఇందులో అనేక సమస్యలుంటే తెలియజేయాలని సూచించారు. ఓటరు జాబితాలో ఎటువంటి తప్పుతడకలు లేకుండా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం నియోజకవర్గ ఏఈఆరలు, ఎన్నికల డిప్యూటి తహసీల్దార్, ఎన్నికల సీనియర్ సహాయకులు రాఘవరెడ్డి, కంప్యూటర్ ఆపరేటర్లు ఉన్నారు.

# జగన్ ఓ రాజకీయ ఉన్మాది

## హింసను ప్రోత్సహించేవాళ్లు రాజకీయాలకు అనర్హులు

## జనసేన పుట్టపర్తి సమన్వయకర్త పత్తి చంద్రశేఖర్ ఆగ్రహం



**బుక్కపట్నం మేజర్ న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి జగన్ ఒక రాజకీయ ఉన్మాది అని సమాజంలో హింసను అరాచకాలను ప్రోత్సహించే ఆయన రాజకీయాలకు అనర్హుడు అంటూ జనసేన పుట్టపర్తి సమన్వయకర్త పత్తి చంద్రశేఖర్ మండి పడ్డారు. పుట్టపర్తి లో ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రకాశం జిల్లా పొదిలిలో ఓ వ్యక్తి తన కారు కింద పడ్డారని తెలిసిన కనీసం మానవత్వం లేకుండా జగన్ వ్యవహరించడం అతని క్రూరత్వానికి నిదర్శనం అన్నారు.రాజకీయాలంటే ప్రజల కోసం పని చేస్తూ ఆదర్శంగా ఉండాలి. ప్రజలకు అండగా ఉండాలన్నారు. దురదృష్టవశాత్తూ ముఖ్యమంత్రిగా పనిచేసి, ఒక పార్టీని నడుపుతున్న వైఎస్ జగన్ తీరు దారుణంగా ఉంటోందన్నారు. కనీస మానవత్వం లేకుండా, ప్రజల ప్రాణాలు కంటే తన రాజకీయ లబ్దికే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నాడని మండిపడ్డారు. పొదిలిలో వైసీపీ కార్యకర్తల అరాచకం అనంతరం... ప్రజల భద్రత దృష్ట్యా పోలీసు శాఖ జగన్ పల్నాడు పర్యటనకు కొన్ని సూచనలు చేసినా బల ప్రదర్శనలా కాకుండా... పరామర్శకు పోలీసు శాఖ అనుమతి ఇచ్చిందన్నారు.అవసరమైన బందోబస్తు కూడా ఏర్పాటు చేశారన్నారు. అయితే ప్రతి అంశాన్ని, ప్రతి పర్యటనను రాజకీయంగా వాడుకోవాలనే ఉద్దేశ్యంతో జగన్ సొంత వ్యూహాలను, కుట్ర వ్యూహాలను అమలు చేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. బెట్టింగ్ లో ఏడాది క్రితం ఆత్మహత్యకు పాల్పడిన వాడికి విగ్రహం పెట్టడమే కాకుండా...ఆ విగ్రహావిష్కరణకు జగన్ వెళ్లాడు. పరామర్శ పేరుతో పర్యటన చేసి మరో ఇద్దరిని బలి తీసుకున్నాడని వండిపడ్డారు. తన పర్యటనలో తన నిర్లక్ష్యం కారణంగా ఇద్దరు చనిపోతే కనీసం జగన్ సంతాపం తెలుపలేదన్నారు. బెట్టింగ్, బ్లేడ్, బ్యాచ్ ల పరామర్శకు యాత్రలు చేసిన జగన్. తన కారణంగా సొంత పార్టీ కార్యకర్తలు చనిపోతే కనీసం స్పందించలేదని,ఇదేనా మానవత్వం అంటే అని ప్రశ్నించారు. తన ప్రచార మోజులో తన కారుతో ఒక దళితుడి తలను తొక్కుకుంటూ నిర్ధాక్షిణంగా జరిగిన ఘటనపై స్పందించని ఘోరమైన మనస్తత్వం ఉన్న వ్యక్తి జగన్మోహన్ రెడ్డిది అన్నారు. సకాలంలో వైద్యం అంది ఉంటే ఆ వృద్ధుడు బ్రతికేవాడని,ఇది జగన్ చేసిన హత్య కాక మరేమిటి అన్నారు.జగన్ కారు కింద సింగయ్యను ఈడ్చుకుంటూ వెళ్ళిన వీడియాలు దాన్ని సమర్థించు కోవడానికి వైసీపీ నాయకులు, సొంత మీడియా ద్వారా చేస్తున్న దిగజారుడు రాజకీయం నిజంగా అసహ్యం పుట్టిస్తోందన్నారు. నేరస్తుడు అధికారంలో వున్నా... ప్రతిపక్షంలో వున్నా రాష్ట్రానికి, ప్రజలకు ప్రమాదమన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం ఎవరి ప్రాణాలు అయినా పణంగా పెట్టేవారు రాజకీయాల్లో అర్హులా అన్నది ప్రజలు ఆలోచించాలన్నారు.

# క్షయ వ్యాధిపై అవగాహన



**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** కొత్తచెరువు మండల పరిధిలోని పలు గ్రామాల్లో మంగళవారం క్షయ వ్యాధిపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు డిటిసి సూపర్వైజర్ అబీద్ భాషా తెలిపారు. ఇందులో భాగంగా మండల కేంద్రంలోని కమ్మపాలెంలో ప్రజలకు అవగాహన కల్పించారు. క్షయ వ్యాధి పట్ల ఎవరు నిర్లక్ష్యము వహించరాదని ఎవరికైనా రెండు వారాలకు మించి దగ్గు తో పాటు గళ్ళ పడడము, ఛాతిలో నొప్పి ఉండడము, ఉదయము సాయంత్రము జ్వరము రావడము, బరువు తగ్గడము, ఆకలి మందగించడము మొదలగు లక్షణములు ఉన్న వెంటనే వైద్యులను సంప్రదించవలెనని, క్షయ వ్యాధి ఉన్న వారికి ఉచిత వైద్య సదుపాయము పౌష్టికారము కొరకు రూ 6000 ఇచ్చేదరని, క్షయ వ్యాధి వారితో పాటు సన్నిహితంగా ఉన్న వారికి సి వై టీ బి పరీక్షలు చేస్తారని, వ్యక్తి గత శుభ్రత పరిసరాల పరిశుభ్రత పాటించి ప్రజలు ఆరోగ్య వంతమైన జీవనం సాగించాలని కోరారు.ఈ కార్యక్రమములో ఎం పి హెచ్ ఎ కిష్టప్ప ఆశా వర్కర్లు పద్మావతి సుధా పాల్గొన్నారు.

# నూతన కన్వీనర్ ను సన్మానించిన వైకాపా నాయకులు



**మడకశిర, మేజర్ న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మడకశిర పట్టణ కన్వీనర్ గా వాల్మీకి సతీష్ ను నియమిస్తూ కేంద్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి ప్రకటన వెలువడింది.దీంతో స్థానిక పట్టణంలోని మంగళవారం సతీష్ స్వగృహంలో మండలంలోని వైకాపా నాయకులు నూతన కన్వీనర్ సతీష్ కు పూల మాలలు వేసి, శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం పట్టణ ఉపాధ్యక్షులుగా ఎన్నికైన గోపిని సైతం నాయకులు సన్మానించారు.. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి .పట్టణ కన్వీనర్ సతీష్ మాట్లాడుతూ, ఎన్నో ఏళ్లుగా పార్టీలో అహర్నిశలు కష్టపడుతూ పనిచేశానని ఇప్పుడు తనకు పార్టీ నుండి కన్వీనర్ గా అవకాశం కల్పించారని ఇంతటి గొప్ప అవకాశం కల్పించిన అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డికి,మడకశిర సమన్వయకర్త ఈరలక్కప్ప కు కృతజ్ఞతలు తెలిపారు.పట్టణంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని మరింత అభివృద్ధి చేసి వచ్చే ఎన్నికల్లో పార్టీని విజయతీరాలకు చేర్చే విధంగా కృషి చేస్తానని తెలిపారు.ఈ సన్మాన కార్యక్రమంలో ఎంపీపీ కవిత సత్యనారాయణ, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంతు, సీనియర్ నాయకులు తిమ్మప్ప, సర్పంచ్ రంగనాథ్, నారాయణస్వామి, తిమ్మారెడ్డి, దివాకర్, మంజునాథ్, లక్ష్మీనారాయణ, నరసేగౌడ్, రుద్రప్ప, నాగరాజు, గిరీష్, బాబు, జయరామప్ప, నాగభూషణ, లింగరాజు, రామాంజినేయులు, నాగరాజు, శివ, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎగువ గువ్వలపల్లిలో హై ఓల్టేజ్ తో టీవీలు, ఫ్యాన్లు దగ్ధం

## హై ఓల్టేజ్ తో తీవ్ర ఇబ్బందులు పడుతున్న గ్రామస్తులు

## పట్టించుకోని విద్యుత్ శాఖ అధికారులు

**అమడగూరు, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ఎగువ గువ్వలపల్లి గ్రామంలో గత కొన్ని రోజుల నుంచి హై ఓల్టేజ్ కారణంగా ఇళ్లలోని టీవీలు, ఫ్యాన్లు తదితర వస్తువులు కాలిపోతున్నాయని గ్రామస్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాలు, ఇళ్ళ కు కూడా విద్యుత్ రావడంతో ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని గ్రామస్తులు భయాందోళన చెందుతున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామంలో ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుచేసి చాలాకాలం కావడం తో ట్రాన్స్ఫార్మర్ అధిక ఓల్టేజ్ సమస్య వస్తుందని గ్రామస్తులు తెలిపారు. విద్యుత్ హై వోల్టేజ్ కారణంగా తాము ఇబ్బందులు పడుతున్నామని, ఇళ్లకి విద్యుత్ వస్తుండడంతో ఇళ్లలోని చిన్నపిల్లలు గోడలను, ఇనుప వస్తువులను విద్యుత్ ప్రచారం అవుతోందని ఎక్కడ తాకితే ఏమవుతుందో అన్న ఆందోళన చెందుతున్నామని వాపోయారు. ఇప్పటికే చాలా ఇళ్లలో టీవీలు ఎలక్ట్రానిక్ వస్తువులు హైవోల్టేజ్ కారణంగా కాలిపోయినట్లు గ్రామస్తులు వాపోయారు. సమస్యను స్థానికంగా ఉన్న విద్యుత్ శాఖ అధికారులకు తెలిపిన వారు స్పందించలేదని గ్రామస్తుల ఆరోపిస్తున్నారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఏదైనా జరగరాని ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని గ్రామ ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటి కైనా విద్యుత్ అధికారులు స్పందించి గ్రామానికి పాత ట్రాన్స్ఫార్మర్ను తొలగించి నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేసి హై వోల్టేజ్ సమస్య పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు. లేనిపక్షంలో విద్యుత్ శాఖ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున ధర్నా చేపడతామని గ్రామస్తులు హెచ్చరించారు.

## పరిసరాల పరిశుభ్రతతోనే

# సంపూర్ణ ఆరోగ్యం



**తాడిమర్రి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో బి.సి ఎస్. సి కస్తూరిబా వసతిగృహం లందు ముందస్తు జాగ్రత్త చర్యలో భాగంగా డాక్టర్ హరిత సూచనల మేరకు సబ్ యూనిట్ అధికారి జయరాంనాయక్ ఆధ్వర్యంలో మాలతీయన్ డబ్ల్యూ. డి. పి.స్ప్రే. చేయించడం జరిగింది. డెంగీ మలేరియా, చికెన్ గునియా తదితర విషజ్వరాలు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా మాలతీయన్ స్ప్రే చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ధర్మవరం మలేరియా సబ్ యూనిట్ అధికారి జయరాంనాయక్,బీసీ హాస్టల్ వార్డెన్ విష్ణు, కేజీబీవీ ప్రిన్సిపాల్ వాణి సూపెర్వైజర్ రాంకుమార్ హెల్త్ అసిస్టెంట్ హర్షవర్ధన్ ఏ న్ ఎం కొమల ఆశవర్కర్ నర్సమ్మ పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా కార్డెన్, సెర్చ్ తనిఖీలు.

## అల్లర్లు.. గొడవల జోలికి వెళ్ళకండి..



**పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా పరిధిలోని పుట్టపర్తి, కదిరి ,హిందూపురం ధర్మవరం డీఎస్పీ లు విజయ్ కుమార్ హేమంత్ కుమార్, కేవీ మహేష్, శివన్నారాయణ స్వామి పర్యవేక్షణలో హిందూ పురం టూ టౌన్, కదిరి రూరల్,సిఐ లు,కరీం, నిరంజన్ రెడ్డి ,బత్తలపల్లి, పుట్టపర్తి రూరల్, ఎస్సైలు, మండలాలలో సిబ్బంది తో కలిసి కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. అక్రమ మద్యం అమ్మే నివాసాలను అనుమానాస్పద ఇళ్లల్లో తనిఖీలు నిర్వహించారు. రోడ్ సేఫ్టీ బాల్య వివాహాలు సైబర్ క్రైమ్ పై అవగాహన కల్పించారు. గొడవలు, అల్లర్లు జోలికి వెళ్లొద్దని, జీవితాలు నాశనం చేసుకోవద్దని పోలీసు అధికారులు సూచించారు.

## 2338 క్వింటాళ్ల వేరుశనగ పంపిణీ... ఏవో రవీంద్ర

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** మండల రైతాంగ ఖరీఫ్ సీజన్ అవసరాల నిమిత్తం ప్రభుత్వం సబ్సిడీ ధరల పై పంపిణీ చేసిన విత్తన వేరుశనగ కాయలను పంపిణీ చేస్తున్నట్లు వ్యవసాయ అధికారి రవీంద్ర తెలిపారు. విత్తన వేరుశనక్కాయలు మంగళవారం వరకు సుమారు 23 38 క్వింటాళ్ల విత్తన కాయలను రైతులకు పంపిణీ చేసినట్లు ఏవో రవీంద్ర తెలిపారు. ప్రస్తుతం వర్షాలు కురిసే అవకాశం ఉందని, రైతులు సకాలంలో పంటలు సాగు చేసుకోవాలని ఆయన సూచించారు.

## ఎంటిఎస్ ఉపాధ్యాయులకు అన్ని ఖాళీలను చూపించాలి : ఏపీటీఎఫ్ డిమాండ్



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** మినిమం టైం స్కేల్ తో పనిచేస్తున్న ఎం టి ఎస్ ఉపాధ్యాయు లకు సుదూర ప్రాంతాల్లో జిల్లాలోని బార్డర్ పాఠశాలలలోని ఖాళీలను మాత్రమే చూపించడం అన్యాయమని వారికి న్యాయం చేస్తూ అన్ని మండలాలలో ఏకోపాధ్య పాఠశాలలుగా ఉన్న ప్రతి పాఠశాలలోనూ ఖాళీలుగా చూపించాలని ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వెంకటేష్ రాయల్, సిరాజుద్దీన్ డిమాండ్ చేశారు. అనం తపురం జిల్లా పర్యటనకు విచ్చేసిన ప్రాంతీయ సంచాలకులు శామ్యూల్ కు వినతి పత్రం సమర్పించారు. జిల్లాలోని అనేక ఏకోపాధ్యా ఉపాధ్యా యులు ఉన్న ప్రాథమిక పాఠశాలలకు ఎంటిఎస్ ఉపాధ్యాయులను కేటా యించాలి. దాదాపు 300 పైగా ఖాళీలు ఉన్న మున్సిపల్ పాఠశాలలకు ఎంపీ ఉపాధ్యాయులను కేటాయించాలి. ఉపాధ్యాయులు లేని ప్రాథమి కోన్నత పాఠశాలలకు కూడా ఎంటిఎస్ ఉపాధ్యాయులను కేటాయించాలి. విద్యార్థుల సంఖ్య 50 దాటిన బేసిక్ ప్రాథమిక పాఠశాలలకు ఎంటిఎస్ ఉపాధ్యాయులను కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ సిరాజుద్దీన్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి బి నరసింహులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సర్దార్ వలి రాష్ట్ర కౌన్సిలర్ వెంకటరమణ జిల్లా ఆడిట్ కన్వీనర్ వన్నప్ప తదితరులు పాల్గొన్నారు.


## వడ్డే ఓబన్న విగ్రహం ఏర్పాటుకు స్థలం కేటాయించాలని వినతి



**అమడగూరు, మేజర్ న్యూస్:** మొట్ట మొదటి స్వాతంత్ర సమరయోధుడు రేనాటి వీరుడు వడ్డే ఓబన్న విగ్రహం ఏర్పా టుకు స్థలం కేటాయించాలని మంగళవారం వడ్డెర సంఘం ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి మమత కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వడ్డెర నాయకులు మాట్లాడుతూ వడ్డే ఓబన్న విగ్రహం మండల కేంద్రంలో ఏర్పాటు చేయడా నికి స్థలం కేటాయించాలని కోరారు. దీనిపై స్పందించిన పంచాయతీ కార్యదర్శి మమత మాట్లాడుతూ వడ్డే ఓబన్న విగ్రహం ఏర్పాటు చేసుకోవడానికి సానుకూలంగా స్పంచినట్లు తెలిపారు. అలాగే ట్రైనీ డీఎస్పి ఉదయ పావని లను కలిసి ఓబన్న విగ్రహం ఏర్పాటుకు మండల కేంద్రంలో అనుమతులు ఇవ్వాలని కోరారు. డి ఎస్ పి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమం లో వడ్డెర సంఘం మండల అధ్యక్షుడు దొనకొండ రమణప్ప, వడ్డెర సంఘం గౌరవ అధ్యక్షుడు అమర్నాథ్, యు.సుధాకర్, ఉపాధ్యక్షుడు వెంకటరమణ, ప్రధా న కార్యదర్శి తిరుపాల్, శ్రీనివాసులు, విశ్వనాథ,తదితరులు పాల్గొన్నారు.

# అధిక ఫీజులు వసూలు చేస్తున్న బెల్లా పబ్లిక్ స్కూల్ తనిఖీ చేసిన ఎంఈఓ

**-విద్యార్థుల తల్లిదండ్రులను అతి తెలివితేటలతో భయభ్రాంతులకు గురిచేసిన వర్గీస్ పుల్పల్లి.**



FEES DETAILS - 2025-26

| CLASS | SCHOOL FEES | ADMISSION FEES | EXAM FEES | PTA | TOTAL |
|---|---|---|---|---|---|
| NURSERY | 12000 | 2000 | 0 | 1000 | 15000 |
| LKG | 12000 | 2000 | 0 | 1000 | 15000 |
| UKG | 12000 | 2000 | 0 | 1000 | 15000 |
| 1st | 13000 | 2000 | 500 | 1000 | 1650 |
| 2nd | 13000 | 2000 | 500 | 1000 | 1650 |
| 3rd | 14000 | 2000 | 500 | 1000 | 1750 |
| 4th | 14000 | 2000 | 500 | 1000 | 1750 |
| 5th | 16000 | 2000 | 500 | 1000 | 1950 |
| 6th | 16000 | 2000 | 500 | 1000 | 1950 |
| 7th | 16000 | 2000 | 500 | 1000 | 1950 |

**పరిగి మేజర్ న్యూస్:** చదువు అనేది భావితరాల బాల, బాలికలకు అభివృద్ధికి బాటగా మారడం కన్నా "అప్పుల " భారంగా మారుతోంది. వాస్తవానికి ఇది భవిష్యత్తు తరాలకు వేసిన భారం కాదు, మండల వ్యాప్తంగా విద్యలో అసమానతల దృష్టాంతంగా మారింది. కేరళకు చెందిన వర్గీస్ పుల్పల్లి బెల్లా పబ్లిక్ స్కూల్ మండల పరిధిలోని శ్రీ రంగరాజుల పల్లికి వెళ్లే రహదారి పక్కన ఇటుక బట్టీల మధ్యలో స్థాపించారు. ఈ పాఠశాల ఫ్లెక్సీలో ఉత్సాహాన్ని పెంచే కొటేషన్స్ సిద్ధం చేశారు, నేటి పాఠకులు రేపు నాయకుడు అని మరి ముఖ్యంగా మీ పిల్లలకు ఇంగ్లీషు చదవటం రాదా? రాయడం రాదా? మాట్లాడ్డం రాదా? అయితే వెంటనే సంప్రదించండి అనే ఒకే ఒక లైన్ వారి పిల్లల భవిష్యత్తు మారుతుందని వెంటనే సంప్రదించడం జాయిన్ అవ్వడం. ఇటుక బట్టీల కాలుష్యం మధ్యన ఉన్న ఈ పాఠశాల వల్ల అనారోగ్యానికి గురవడం .అధిక ఫీజులు వసూలు చేస్తున్నారు అనే శీర్షికలు మంగళవారం ఉదయం పత్రికల్లో వచ్చిన కథనానికి స్పందించి మండల విద్యాశాఖ అధికారి లక్ష్మీదేవి అకస్మాత్తుగా తనిఖీ చేసి అడ్మిషన్లు ఎన్ని జరిగాయి ఫీజులు సంబంధించి పేరెంట్స్ కమిటీకి చర్చించిన రిజిస్టర్లు మరికొన్ని ముఖ్యమైన రిజిస్టర్లు చూపించాలని కోరారు. కనిపించడం లేదంటూ చాలా తేలిగ్గా యాజమాన్యం సమాధానం తెలిపారు. పాఠశాల గదులలో పొడవు12టి6 ఇంచులు కిటికీలు మాత్రమే అమర్చారు. ఈ విషయాలపై అన్ని రిజిస్టర్లు సాయంకాలం లోపల కార్యాలయానికి తీసుకురావాలని మండల విద్యాశాఖ అధికారి లక్ష్మీదేవి బిల్లా పబ్లిక్ స్కూల్ యాజమాన్యానికి నోటీసు అందజేశారు. ఎంఈఓ లక్ష్మీదేవి మాట్లాడుతూ అధిక ఫీజులు వసూలు చేస్తున్నది వాస్తవమే అని నిర్ధారించారు. పూర్తి వివరాలు అన్ని రికార్డులు ఎంక్వయిరీ చేసి పూర్తి సమాచారం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి మరో ప్రెస్ మీట్ లో తెలియజేస్తామని తెలిపారు.



# నాగ సాధువులతో రుద్రభూమికి ప్రత్యేక పూజలు

**తాడిపత్రి,మేజర్ న్యూస్:** తాడిపత్రి పట్టణంలోని పెన్నా నది ఒడ్డున ఉన్న రుద్రభూమికి కాశీ క్షేత్రానికి చెందిన నాగ సాధువులచే మంగళవారం మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి ప్రత్యేక పూజలు చేయించారు. ఈ సందర్భంగా నాగసాధువులు మాట్లాడుతూ స్మశానంలో చేపట్టిన సమాధుల తొలగింపులో ఊరికి ఎలాంటి సమస్యలు ఎదురు కాకుండా రుద్ర భూమిలో శాంతి పూజలు చేయడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ హరినాథ్ రెడ్డి, హిందూ సంఘ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణ మిత్ర కిట్లు పంపిణీ

**లేపాక్షి, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాల తో పాటు నోటి పుస్తకాలు, బ్యాగ్లు, షూ, టై ఇతరత్రా వాటిని ఉచితంగా అందజేస్తుందని ఎంఈఓ నాగరాజు నాయక్ తెలిపారు. మంగళవారం లేపాక్షి మండల కేంద్రంలోని తిలక్ నగర్ పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్లను పంపిణీ చేయడం జరిగింది. సందర్భంగా మాట్లాడుతూ మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో 5604 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని, వారందరికీ బ్యాగ్ లతోపాటు ఇతర వాటిని అందించడం జరుగుతుందన్నారు. తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలల మోజులో పడకుండా ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చదివించాలని కోరారు. ప్రభుత్వం అందజేస్తున్న వాటిని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# తెగుళ్ల నివారణకు యాజమాన్య పద్ధతులు పాటించండి

**-జిల్లా వ్యవసాయాధికారిణి ఉమామహేశ్వరమ్మ**



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** ఈ ఖరీఫ్ సీజన్ లో సాగుచేసిన పంటలను చీడపీడల తెగుళ్ల నుండి కాపాడుకోవడానికి యాజమాన్య పద్ధతులు పాటించాలని జిల్లా వ్యవసాయాధికారిణి ఉమామహేశ్వరమ్మ తెలిపారు. మున్సిపల్ పరిధిలోని పైతోట కాలనీలో ఏడీఏ లక్ష్మానాయక్ ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన పొలం పిలుస్తోంది కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె రైతులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ప్రభుత్వం సబ్సిడీ ధరతో అందించే వేరుశనగ ను రైతులు తీసుకోవాలని సూచించారు. అలాగే వేరుశనగ పంటలో అంతర పంటలుగా కంది, ఆముదం తప్పకుండా వేసుకోవాలని ఆమె తెలిపారు. ప్రతి రైతు పంటల భీమా చెల్లించుకోవాలని, మట్టి నమూనా పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి అహమ్మద్ బాషా, రేతుసేవా కేంద్రం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## మాయమాటలతో మోసం చేస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్న పోలీసులు



**అనంతపురం మేజర్ న్యూస్** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి వచ్చే అమాయకుల ను బురిడీ కొట్టించి వారి నుంచి వసూళ్లకు పాల్పడుతున్న నిరంజన్ అనే వ్యక్తిని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సెక్యూరిటీ సిబ్బంది అదుపులో తీసుకున్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పరిధిలో మాయమాటలతో ఆసుపత్రికి వచ్చే రోగుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని ఇతను వసూళ్లకు పాల్పడుతున్నట్లుగా వారు గుర్తించారు. దీంతో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని స్కానింగ్ కేంద్రం వద్ద మాయ మాటలు చెబుతూ శస్త్ర చికిత్స చేయాలంటే 6000 అందించాలని అక్కడికి చేరుకున్న రోగులను మాయమాటలతో మభ్యపెడుతున్న నేపథ్యంలో అతనిని అదుపులోకి తీసుకున్నారు. నగరానికి చెందిన వ్యక్తిగా గుర్తించి ఆసుపత్రిలో వైద్యం కోసం ఎలాంటి రుసుము చెల్లించే అవసరం లేదని తెలపగా దానికి ఇష్టానుసారంగా మాట్లాడుతూ వారిపై దౌర్జన్యానికి దిగాడు. దీంతో అతని గురించి ఆరా తీయగా ఇతరుల వద్ద కూడా వసూళ్లకు పాల్పడినట్లుగా వారు గుర్తించారు. దీంతో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని అవుట్ పోస్ట్ కు తరలించి, సమగ్ర విచారణ నిమిత్తం టూటౌన్ పోలీసులకు అప్పగించారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పరిధిలో ఇటీవల కాలంలో సైబర్ మోసాలకు పాల్పడుతున్న ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రోగులు వారి సహాయకులు కోరుతున్నారు.

జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కళ్యాణదుర్గం, శెట్టూరు, కుందుర్పి,
కంబదూరు

## డి ఎల్ డి వో బాధ్యతలు స్వీకరణ



**కదిరి, మేజర్ న్యూస్ :** కదిరి డివిజనల్ అభివృద్ధి అధికారి గా వెంకటరత్నం బాధ్యత లు చేపట్టారు. బాధ్యతలు చేపట్టిన డి ఎల్ డిఓ మంగళవారం కదిరి ఎంపీ డీవో కార్యాలయంలో డివిజన్ పరిధిలోని ఎంపీడీవోలు, డిప్యూటీ ఎంపీడీవోలు, పరిపాలన అధికారులతో సమస్య సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయతీల అభివృద్ధి, వీధి దీపాలు, ప్రస్తుతం నడుస్తున్న సచివాలయాల సర్వేలపై సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా మొదటగా డీఎల్డీవో వెంకటరత్నం కు కదిరి ఎంపీడీవో పోలప్ప పుష్పగుచ్చం అందజేసి వేసి ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో డివిజన్ పరిధిలోని అధికారులు పాల్గొన్నారు.

## 28న వక్ఫ్ బోర్డు పరిధిలోని భూముల వేలం

**- జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి రామసుబ్బారెడ్డి**

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** రాష్ట్ర వక్ఫ్ బోర్డు ఆదేశాల మేరకు అనంతపురం జిల్లాలోని గుంతకల్లు, డి హిరే హాల్ మండలంలోని వక్ఫ్ బోర్డు పరిధిలోని మెట్ట భూములను మూడు సంవత్సరాల గాను గుత్తకు వేలంపాటను ఈనెల 28న జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు ఆ శాఖ ఎడి రామసుబ్బారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. హజ్రత్ సయ్యద్ అలీ అక్బర్ ఉర్స్ మస్తాన్ వలి దర్గాహి వక్ఫ్ బోర్డ్ పరిధిలోని గుంతకల్లు మండలం 132 - ఏ లోని 7-34 ఎకరాలు, , 137-సీ లోని 24-74 ఎకరాల మెట్ట భూమి, అశు రార్తానా వక్ఫ్ బోర్డు పరిధిలోని సర్వే నంబర్ 209లో 23-30 ఎకరాల మెట్ట భూమి సాగు కోసం వేలంపాటను తెలిపారు.బహిరంగ వేలంలో పాల్గొనేవారు జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి కార్యాలయంలో ఒక్కొక్క ఐటమ్ కు రూ.10,000 చొప్పున చెల్లించి వేలంలో పాల్గొనాలన్నారు. మరిన్ని వివరాల కోసం సెల్ నెంబర్ : 996647586 కు సంప్రదించాలని తెలిపారు.

# క్రూరత్వంతో కూడిన రాజకీయ ఉన్మాదమే జగన్ నైజం

**సింగయ్య ప్రమాద మరణం ముమ్మాటికి హత్య నేరమే..**
**- బెట్టింగ్.. బ్లేడ్.. గంజాయి బ్యాచ్ లను పరామర్శించేందుకు జగన్ యాత్రలు చేయడం సిగ్గుచేటు..**
**- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో సుపరిపాలనను జీర్ణించుకోలేకనే వైయస్ జగన్ కుట్రపూరిత విధ్వంసాలకు తెరతీస్తున్నారు..**
**-పాత్రికేయుల సమావేశంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి వ్యవహార శైలి పట్ల ఆగ్రహా వైశాన్ని వ్యక్తం చేసిన జనసేన జిల్లా అధ్యక్షులు అహుడ చైర్మన్ టిసి వరుణ్**



**అనంతపురం, ప్రతినిధి మేజర్ న్యూస్** క్రూరత్వంతో కూడిన రాజకీయ ఉన్మాదమే జగన్ నైజం అని.. కార్యకర్త కారు కింద పడితే కాపాడాల్సింది పోయి.. చిక్కటి చిరునవ్వుతో జేజేలు కొట్టించుకున్న దుర్మార్గుడు జగన్. సింగయ్యది ప్రమాద మరణం కాదని ముమ్మాటికీ హత్య నేరమే అవుతుందని జనసేన జిల్లా అధ్యక్షులు, అహుడ చైర్మన్ టీసి వరుణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం అనంతపురం సప్తగిరి సర్కిల్ జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వ్యవహార శైలిని జనసేన పార్టీ పక్షాన టిసి వరుణ్ తూర్పారబట్టారు. బెట్టింగ్.. బ్లేడ్.. గంజాయి బ్యాచ్ లను పరామర్శించేందుకు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి యాత్రలు చేయడం సిగ్గుచేటు అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో సుపరిపాలనను జీర్ణించుకోలేకనే తన ఉనికిని కాపాడుకునేందుకు వైయస్ జగన్మోహన్ రెడ్డి కుట్రపూరిత విధ్వంసాలకు తెరతీస్తున్నారని మండిపడ్డారు. పొదిలి ఘటనకు వైయస్ జగన్మోహన్ రెడ్డి పూర్తి బాధ్యత వహించాలన్నారు. మానవత్వం మరిచి.. ఒళ్లంతా క్రూరత్వం నింపుకొని ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతామంటే కూటమి ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని వరుణ్ హెచ్చరించారు. కార్యక్రమంలో

ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, రాయలసీమ ప్రాంతీయ మహిళా కోఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత, జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మర నాగేంద్ర, నగర ఉపాధ్యక్షులు గ్రంధి దివాకర్, జక్కిరెడ్డి ఆదినారాయణ, జిల్లా కార్యదర్శులు సంజీవ రాయుడు, రాపా ధనంజయ్, ఇండ్ల కిరణ్ కుమార్, జిల్లా సహాయ కార్యదర్శిలు జయమ్మ, అవుకు విజయకుమార్, ముప్పూరి కృష్ణ నగర ప్రధాన కార్యదర్శి హుస్సేన్, నగర కార్యదర్శిలు విశ్వనాథ్, లాల్ స్వామి, సంపత్, వల్లంశెట్టి వెంకటరమణ, కార్యక్రమాలు కమిటీ సభ్యులు సంతోష్, వీరమహిళలు అనసూయ, దాసరి సరిత, శైలజ, మంజుల, శరణ్య, సోమ సుందరి, నాయకులు మధుసూదన్, లక్ష్మన్న, ప్రసాద్, రమణ తదితరులు పాల్గొన్నారు.

# పొలం పిలుస్తోంది కార్యక్రమం




**తనకల్లు, మేజర్ న్యూస్ :**మండల పరిధిలోనిరెడ్డివారిపల్లి, గుంజు వారిపల్లి గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్య క్రమం నిర్వహించారు. వేరుశనగ, మొక్క జొన్న పంటలను పరిశీలించి అనంతరం రైతులతో సమావేశం ఏర్పాటు చేసి సమగ్ర పంట యాజమాన్య పద్ధతులు చీడపీడల నివారణ చర్యల గురించి తెలియజే శారు. వేసవి దుక్కుల వలన కలిగే ప్రయో జనాలు, వేరుశనగలో విత్తన వాడాల్సిన మందులు గురించి, పూత దశలో జిప్సం వాడకం వలన కాయ గట్టితనం తోపాటు నూనె శాతం పెరుగు తుందన్నారు. మొక్క జొన్న లో మామూ లుగా వచ్చి కత్తెర పురుగు నివారణ చర్యలు, ఉద్యాన శాఖ వారు ప్రభుత్వ పథకాల, సబ్సిడీ వివరాలు తెలియ జేశారు. కావాల్సిన రైతులు హార్టికల్చర్ వారిని సంప్రదించా లని తెలియజేయడం జరిగింది. టమాటోలో నూతన సాగు విధానా లు, పంటలలో ఆశించే చీడపీడల నివారణ చర్యలను హార్టికల్చర్ ఆఫీసర్ లావణ్య తెలియజేశారు. కౌలు రైతులకు సిసిఆర్సి కార్డ్స్ ఇవ్వడం జరుగుతుందన్నారు. పంట సాగులో మందు లు పిచికారి మందులు కొరకు డ్రోన్ వాడకము ప్రభుత్వం అందజేస్తు న్న సబ్సిడీ వివరాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఏవో భారతి, హెచ్ ఓ లావణ్య, ఏఈఓ ప్రశాంతి, వి హెచ్ఏ భార్గవి, రైతుల నాగేంద్రప్రసాద్ తది తరులు పాల్గొన్నారు.

# వారపు సంతలో సెల్ ఫోన్ దొంగలు హల్ చల్

**నల్లమాడ, మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన నల్లమాడ లో ప్రతివారం నిర్వహించే వారపు సంతలో సెల్ ఫోన్ దొంగలు హల్ చల్ చేశారు. నల్లమాడ గ్రామానికి చెందిన డి. ఓబిరెడ్డి వారపు సంత లో కూరగాయలు కొనుగోలు చేయడానికి వెళ్లడం జరిగిందని, కూరగాయలు కొను గోలు చేసి మరోచోట నిలబడి సెల్ ఫోన్ జేబులో పరిశీలించగా అపహరణకు గురైన ట్లు గుర్తించి కూరగాయలు కొనుగోలు చేసిన చోట, ఇతర మహిళల ను వాకబు చేసినా ఫలితం లేకుండా పోయింది. గతంలో అనేక సార్లు ఇదే వారపు సంతలో అనేక మంది సెల్ ఫోన్లు దొంగలు సునాయాసంగా దొంగలించి పట్టుబడిన సంఘటనలు కూడా ఉన్నాయి. ప్రస్తుతం సెల్ ఫోన్లు దొంగలు యధా విధిగా వారపు సంత కు వచ్చే మహిళలు, పురుషులను ఏ మార్చి దొంగలిస్తున్నట్లు బాధితులు పేర్కొంటున్నారు. వారపు సంతలో సెల్ ఫోన్లు దొంగలు ను గుర్తించి చర్యలు తీసుకోవాలని బాధితులు పేర్కొంటున్నారు. దొంగలు దోచుకెళ్లిన సెల్ఫోన్ సుమారు రూ. 15 వేల పైబడి పెట్టి కొనుగోలు చేసినట్లు బాధితుడు ఓబిరెడ్డి పేర్కొంటున్నారు. పోలీసులు చర్యలు చేపట్టి న్యాయం చేయాలని ఆయన కోరారు.

# పండ్ల తోటల పెంపకానికి దరఖాస్తు చేసుకోండి

**-ఎంపీడీవో రామా నాయక్**

**తనకల్లు ,మేజర్ న్యూస్ :** మండలంలోని చిన్న, సన్నకారు రైతులు పండ్లతోటల పెంపకం కోసం దరఖాస్తు చేసు కోవాలని మంగళవారం ఎంపీడీవో రామా నాయక్ విలేకరుల సమావేశంలో తెలియజే శారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025-26 ఆర్థిక సంవత్సరం గాను మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పండ్ల తోటల పెంపకంపై ఆసక్తి కలిగిన చిన్న, సన్న కారు రైతులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఒక కుటుంబానికి 5 ఎకరాల లోపు భూమి కలిగి వన్ బి, పట్టాదారు పాస్ బుక్, ఆధార్ కార్డు, బ్యాంకు అకౌంట్, రేషన్ కార్డు, ఉపాధి జాబ్ కార్డు, సంబంధిత పత్రాలతో జులై 1వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ పథకం కింద 18 రకాల మొక్కలు అందజేయడం జరుగుతుందన్నారు.

# విద్యార్థికి ఆర్థిక సాయం అందజేసిన టిడిపి నేత

**- కాటాప్ప గారి రామలింగారెడ్డి**



**బుక్కరాయ సముద్రం మేజర్ న్యూస్ :-** కళాశాల ఫీజు చెల్లించడం కోసం ఆర్థిక పరిస్థితి బాగాలేక ఇబ్బంది పడుతున్న తన స్వగ్రామంలో విద్యార్థి కాలేజ్ ఫీజు నిమ్మితం రూ. 10,000 ఆర్థికసాయంను టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కాటప్పగారి రామలింగారెడ్డి మంగళవారం అందజేశారు. వివరాల్లోకెళితే బుక్కరాయసముద్రం మండలం సిద్దారంపురం గ్రామంలోని బండారు కొండయ్య (ప్రభు ) కుమార్తె కాలేజ్ ఫిజు నిమ్మితం ఆర్థిక పరిస్థితి బాగా లేనందున రు. 10,000 ఆర్థికసాయంను టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కాటప్పగారి రామలింగారెడ్డి అందించారు . ఈ కార్యక్రమంలో తలారి నాగేంద్ర, మారుతీ , చెన్నమయ్య, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీగా పాత్రికేయుడు లక్ష్మీపతి



**మడకశిర, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని చందకచెర్ల గ్రామపంచాయతీ భీమరాయన పల్లి గ్రామానికి చెందిన 99టీవీ న్యూస్ ఛానల్ పాత్రికేయుడు లక్ష్మీపతి ని సత్యసాయి జిల్లా జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్ లో జాయింట్ సెక్రటరీగా నియమించడం పట్ల గ్రామస్తులు,తోటి పాత్రికేయ మిత్రులు హ ర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్ లో జాయింట్ సెక్రెటరీగా నియమించడం పట్ల పాత్రికేయుడు లక్ష్మీపతి బి ఆర్ కే న్యూస్ ఛానల్ రాయలసీమ ఇన్చార్జ్ విజయ్ కుమార్ కుకృతజ్ఞతలు తెలిపారు.

# అనుమానిత వ్యక్తులు లాడ్జిలకు వస్తే సమాచారం ఇవ్వాలి

**పట్టణ సిఐ డివి నారాయణరెడ్డి**



**కదిరి, మేజర్ న్యూస్:** పట్టణంలోని లాడ్జి, డేర్మటరి, రెసిడెన్సి యజమానులు, వాటిలో పనిచేసే సిబ్బందితో పట్టణ సీఐ డి వి నారాయణ రెడ్డి మంగళవారం సమావేశం ఏర్పాటు చేశారు. మాట్లాడుతూ ఇతర ప్రాంతాల నుంచి లాడ్జిలకు, రెసిడెన్సీ లకు వచ్చే వారిపట్ల అప్రమత్తంగా ఉండాలని, వారిపై మీకు ఏ చిన్న అనుమానం వచ్చిన వెంటనే తమకు సమాచారం ఇవ్వాలని సిఐ సూచించారు. అలాగే లాడ్జిలకు వచ్చేవారి వివరాలను పక్కగా నమోదు చేసుకోవాలని, ప్రతి లాడ్జి లోనూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. గుర్తు తెలియని, వ్యక్తులు అనుమానిత వ్యక్తుల కదలికలను పసిగట్టి సమాచారం చేర వేస్తే వారిపై తక్షణం స్పందించి చర్యలు చేపడతామని సిఐ వివరించారు.

# సమగ్ర శిక్ష జీవోలకు విరుద్ధ నోటిఫికేషన్ సవరణ చేయాలి

**రిజర్వేషన్ హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు జీవి ఉజ్వల్**



**అనంతపురం విద్య మేజర్ న్యూస్** జిల్లా సమగ్ర శిక్ష కార్యాలయంలో నిబంధనలు, జీవోలకు విరుద్ధంగా ఇచ్చిన నోటిఫికేషన్ తక్షణమే సవరణ చేయాలని రిజర్వేషన్ హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు జీవీ ఉజ్వల్ డిమాండ్ చేశారు. జీవో ఎంఎస్ నెంబర్ 2 కు విరుద్ధంగా ఈ జీవో ప్రకారం ఐదు సంవత్సరాల ఫారెన్ సర్వీస్ తర్వాత సంవత్సరం విరామం అనంతరమే ఫారిన్ సర్వీస్ లోకి రావడానికి అవకాశం ఉందన్నారు. కానీ సమగ్ర శిక్ష అధికారిని సమగ్ర శిక్ష జిల్లా కోఆర్డినేటర్ అయిన జిల్లా విద్యాశాఖ అధికారికి తెలియకుండా ధోరణితో వ్యవహరించడం వల్ల అనేక సమస్యలు ఉత్పన్నమవుతున్నాయన్నారు. కావున నిబంధనలు జీవోలు రూల్స్ అందరికీ సమానంగా వర్తించే విధంగా.. సమాన అవకాశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మీనుగా రామాంజనేయులు, ఎమ్మెస్ శివ, రాష్ట్ర అధ్యక్షుడు నగేష్ తదితరులు పాల్గొన్నారు

# వాహనాల తనిఖీలు చేపట్టిన పోలీసులు



**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్** జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాలతో పోలీసులు జిల్లా వ్యాప్తంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. జాతీయ/రాష్ట్రీయ/జిల్లా రహదారులు మరియు జిల్లా కేంద్రం, మున్సిపల్ పట్టణాలు, మండల కేంద్రాలలో వాహనాల తనిఖీలు చేపట్టి రహదారి భద్రతా నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకున్నారు. గంజాయి, తదితర మాదక ద్రవ్యాలు... అక్రమ మద్యం, నాటు సారా, తదితరాలు అక్రమ రవాణా జరుగకుండా వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా రెండవ పట్టణ బుషిన్దబాబు మాట్లాడుతూ... ప్రతి వాహనదారుడు వాహనం నడిపి సమయం లో ప్రతి ఒక్కరు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. వాహనాలు నడిపే సమయంలో మీపై మీ కుటుంబ సభ్యులు ఆధారపడి ఉన్నారన్న విషయాన్ని గుర్తుంచుకుని రోడ్డు భద్రతా నిబంధనలను పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని ప్రజలకు అవగాహన చేశారు.

# రైలు ఢీకొని వ్యక్తి మృతి



**అనంతపురం, మేజర్ న్యూస్ :** గార్లదిన్నె తాటిచెర్ల రైల్వే స్టేషన్ల పరిధిలో రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన మంగళవారం ఉదయం చోటు చేసుకుంది. గుర్తుతెలియని వ్యక్తి 40 నుంచి 45 సంవత్సరాల ఏళ్లు ఉన్న వ్యక్తి ని రైలు ఢీకొని మృతి చెందినట్లుగా స్థానికులు గుర్తించి సమాచారాన్ని రైల్వే పోలీసులకు అందించారు. దీంతో సంఘటన స్థలానికి చేరుకున్న రైల్వే ఎస్సై వెంకటేష్ తన సిబ్బందితో కలిసి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. మృతుడి ఆచూకీ కనుగొనేందుకు సామాజిక మాధ్యమాల ద్వారా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మార్చుడానికి తరలించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# రొళ్ల విశ్రాంత సబ్ ఇన్స్పెక్టర్ సుబ్రహ్మణ్యం ఆకస్మిక మృతి

**ప్రగాఢ సానుభూతి తెలిపిన మార్కెట్ యార్డ్ చైర్మన్ బిఎస్ గు రుమూర్తి.**



**రొళ్ళ, మేజర్ న్యూస్ :** స్థానిక పట్టణంలోని పోలీస్ స్టేషన్లో దాదాపు 3 సంవత్సరాల పాటు పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు నిర్వహించి, అందరిచేత ఉత్తమ అధికారి అనే పేరు తెచ్చుకొని, రొళ్ల మండల రాజకీయ పార్టీల నాయకులు, ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించుకొన్న సుబ్రహ్మణ్యం ఆకస్మిక మరణం అత్యంత బాధాకరమని మార్కెట్ యార్డ్ చైర్మన్ బిఎస్ గురుమూర్తి తెలిపారు.. రొళ్ల మండల ప్రజలకు ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం, ఆదర్శప్రాయం గా ఆయన పేర్కొన్నారు.. ఈ సందర్భంగా ఆయన మృతుని కుటుంబ సభ్యులకు ప్ర గాడ సానుభూతి తెలియజేశారు.

# చికిత్స పొందుతున్నవ్యక్తిని పరామర్శించిన బంగారు కృష్ణమూర్తి



**కదిరి టౌన్, మేజర్ న్యూస్ :** కదిరి మండలం ఎర్రదొడ్డి కి చెందిన బోయ సాంబ గాయపడి కదిరి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న వాల్మీకి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బంగారు కృష్ణ మూర్తి ఆస్పత్రికి వెళ్లి బాధిత వ్యక్తి ని పరామర్శించారు. అనంతరం ఆరోగ్య పరిస్థితి ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాల్మీకి సేవా సంఘం జాయింట్ కార్యదర్శి దొనకొండ ఆనంద్, అధికార ప్రతినిధి ధి మేకల శివప్రసాద్, సురేష్ తదితరులు ఉన్నారు.

## సత్యసాయి జిల్లా జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్ సెక్రటరీగా గిరి ఎంపిక



**హిందూపురం మేజర్ న్యూస్:** అనంతపురం జిల్లా లో జరిగిన జిల్లా జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్ లో భాగంగా సత్యసాయి జిల్లా సెక్రటరీ గా హిందూపురం బి ఆర్కే న్యూస్ రిపోర్టర్ గిరి నియమించడం పట్ల తోటి పాత్రికేయ మిత్రులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్ లో సెక్రెటరీగా నియమించడం పట్ల రిపోర్టర్ గిరి రాష్ట్ర స్థాయి కమిటీ కు, ఉమ్మడి అనంతపురం జిల్లా స్థాయి కమిటీ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# నూతన రోటరీ కార్యవర్గ సమావేశం



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** మంగళవారం స్థానిక రోటరీ ఉన్నత పాఠశాలలో నూతన రోటరీ కార్యవర్గ సమావేశం జరిగినది. ఈ కార్యక్రమంలో కొత్తగా ఎన్నికైన చైర్మన్ బి శిరీష్ కరస్పాండెంట్ ఒక్కల ఉమా ప్రసంగిస్తూ రోటరీ ఉన్నత పాఠశాలకు ఏర్పడిన నూతన కార్యవర్గం 2025 నుండి 2028 వరకు కొనసాగుతుందని, అలాగే పాఠశాలలో విద్యార్థిని విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు, విద్యారంగంలో నిబద్ధత మరియు చురుకుదనంతో కూడిన వారు ఎన్నికైనరని రోటరీ పాఠశాల ఎప్పటిలాగే నైతిక విలువలతో కూడిన విధానాన్ని మరియు విద్యతో పాటు మానవీయ విలువలకు సమానంగా ప్రాధాన్యత నిచ్చే విధంగా విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉంటామన్నారు. విద్యార్థుల బౌద్ధిక, సామాజిక, భావోద్వేగ, నైతిక అభివృద్ధికి దోహదపడే సమగ్ర విద్యా విధానం. ప్రతి తరగతిలో నైతిక విద్య, మానవీయ విలువల చైతన్యం కోసం ప్రత్యేక కార్యక్రమాలు. పాఠశాలలో ఎద్యుకంపు స్మార్ట్ క్లాస్ రూమ్ సదుపాయం అందుబాటులో ఉంది. విజువల్ ప్రెజెంటేషన్ ద్వారా సులభమైన మరియు ఆసక్తికరమైన బోదనను అందించడమే లక్ష్యం. స్పెయిన్ దేశం నుంచి దిగుమతి చేసిన ఆట వస్తువులు చిన్న పిల్లల శారీరక అభివృద్ధికి, సురక్షిత ఆట మాదిరిగా ఏర్పాటు. పాఠశాల విద్యతో పాటు విద్యార్థులలో లాజిక్. గణితం మరియు పోటీ పరీక్షల దృష్టిని పెంపొందించేందుకు ఉచితంగా అభాకస్, ఐఐటీ/ ఒలింపియాడ్ శిక్షణ కల్పిస్తున్నాము. పాఠశాల – తల్లిదండ్రుల మధ్య సఖ్యతను పెంచే సమీక్షా సమావేశాలు, అభిప్రాయ సేకరణ, విద్యార్థి సంక్షేమ కార్యక్రమాలు. ఈ నూతన కమిటీ ఆధ్వర్యంలో రోటరీ హై స్కూల్ మరింత ప్రతిష్టాత్మకంగా, విద్యా-మానవీయ విలువల మేళవింపుతో ముందుకు సాగనుంది. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ మెంబర్లు బి శిరీష్ కుమార్, ఉమా వక్కల, డి మాధవీలత, జి శ్రీనివాసులు, జిఎన్ వరలక్ష్మి, పి సత్యనారాయణ, మెంబర్లు జి శ్రీకాంత్, వి ప్రదీప్ కుమార్, డి సుబ్రహ్మణ్యం, యు సుధీర్ కార్వా, కె రవి కుమార్, జి శివానంద, ఎస్ జగదీష్ గుప్తా, ఎస్ సురేష్ గుప్తా, జీవి లక్ష్మణ్, వి లక్ష్మీనారాయణ గుప్తా, పి రమా మూర్తి, వి ఆర్ ఎస్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ లను క్రీడలలో భాగస్వామ్యం చేయాలన్నదే జేశాప్ లక్ష్యం

**-రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్**

**-అనంతపురం జిల్లా అధ్యక్షుడిగా కోనంకి రవితేజ**



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్:** జర్నలిస్ట్ లను క్రీడలలో భాగస్వామ్యం చేయాలన్నదే జేశాప్ లక్ష్యమని జేశాప్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్ పేర్కొన్నారు..అనంతపురం జిల్లా జేశాప్ (జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ )మహాసభను అనంతపురం నగరంలోని ఆర్.అండ్.బి అతిధి గృహంలో మంగళవారం నిర్వహించారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్, జిల్లా ఇంచార్జ్,రాష్ట్ర కమిటీ సభ్యులు మోహన్ లు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా అనంతపురం, సత్యసాయి కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉమ్మడి జిల్లా గౌరవ అధ్యక్షులుగా రేపటి రామాంజనేయులు, జిల్లా అధ్యక్షులుగా కొనంకి రవితేజ,జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎస్.చంద్రమోహన్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా శివ ప్రసాద్ అనంత పురం, కేశవ నాయుడు,కోశాధికారిగా ఏళ్ల సాయి కుమార్, కార్యదర్శులుగా కుల్లాయప్ప,జాయింట్ సెక్రటరీ శివ, రవి, విజయ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ గుత్తి నాగేంద్ర,ఈసీ మెంబర్లుగా సుధీర్ ,దాదు,కేశవ, ఉపేంద్ర, రవీంద్ర లను ఎంపిక చేశారు.ఈ సందర్భంగాజేశాప్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్,రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటరెడ్డి లు మాట్లాడుతూ 2011 వైజాగ్ లో జేశాప్ ప్రారంభం అయినదన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ఉమ్మడి 13 జిల్లాలలో జేశాప్ కమిటీ లు ఏర్పాటు చేసి క్రీడా జర్నలిస్ట్ లను ప్రోత్సహించడం జరుగుతోందన్నారు.ఇప్పటి వరకు వైజాగ్, కాకినాడ,అనంతపురం, గుంటూరు విజయవాడలలో రాష్ట్ర స్థాయి జర్నలిస్ట్ క్రికెట్ టౌర్నీలు నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు.జిల్లా గౌరవ అధ్యక్షులుగా రేపటి రామాంజనేయులు మాట్లాడుతూ నిత్యం పని ఒత్తిడికి గురి అయ్యే జర్నలిస్ట్ లకు ఉపశమనం కలిగించేందుకు జేశాప్ ఆధ్వర్యంలో క్రీడాపోటీలు ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు.జిల్లా అధ్యక్షులు కొనంకి రవితేజ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి జర్నలిస్ట్ లను జేశాప్ లో భాగస్వామ్యం చేసి వారి ఆసక్తి మేరకు ఆయా క్రీడలలో భాగస్వామ్యం చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు సీనియర్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ప్రజల సౌకర్యార్థం పబ్లిక్ టాయిలెట్లు నిర్మించండి

**మున్సిపల్ కమీషనర్ ను కోరిన బీసీవై పార్టీ గౌని ప్రతాప్ రెడ్డి**



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** రాయదుర్గం పట్టణంలో ప్రజల సౌకర్యార్థం రద్దీగా ఉన్న ప్రాంతాల్లో పబ్లిక్ టాయిలెట్లు నిర్మించాలని బీసీవై పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త గౌని ప్రతాప్ రెడ్డి మంగళవారం మున్సిపల్ కమీషనర్ దివాకర్ రెడ్డిని కోరారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఉద్యోగులు, క్రీడాకారులు, వాకింగ్ చేసేవారితో నిత్యం రద్దీగా ఉంటుందని, అక్కడ పబ్లిక్ టాయిలెట్లు నిర్మించాలని ఆయన కోరారు. అలాగే ప్రతి రోజు అర్థ రాత్రి నుండి ఉదయం దాకా రైతులు తాము పండించిన కూరగాయలు అమ్మకోవడానికి శాంతినగర్ లోని వైఎస్ఆర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన సంతకు వస్తుంటారు. అక్కడ బాత్ రూంలు, వాష్ రూంలు, నీటి సౌకర్యం లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. కావున అక్కడ సౌకర్యాలు కల్పించాలని విన్నవించగా, కమీషనర్ సానుకూలంగా స్పందించినట్లు ప్రతాప్ రెడ్డి తెలిపారు.

# వేరుశనగ సాగులో విత్తన శుద్ధి పై రైతులకు అవగాహన

**మండల వ్యవసాయ అధికారి వెంకట కుమార్**



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** అనంతపురం రూరల్ మండలం ఆలమూరు, కట్టకిందపల్లి గ్రామములో పొలం పిలుస్తుంది కార్యక్రమం గ్రామ సర్పంచ్ సూర్యనారాయణ అధ్యక్షతన మండల వ్యవసాయ అధికారి ఏ వెంకట్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి వెంకట్ కుమార్ మాట్లాడుతూ వేరుశనగ పంట సాగు చేస్తున్న రైతులు విత్తన శుద్ధి చేసుకోవడం ద్వారా రసం పీల్చే పురుగు యొక్క ఉధృతి నివారించవచ్చునని తెలిపారు.జింకు, ఐరన్ లోపం గురించి వివరించారు. వేరుశనగ కాయలు అవసరమైన రైతులకు రైతు భరోసా కేంద్రాలలో సంప్రదిస్తే వెంటనే అందుబాటులోకి తెస్తామని తెలిపారు. ఎల్ ఆర్ జి 41,52 విత్తనములు కూడా గ్రామస్థాయిలో కావలసిన రసానికి ఎరువులు కూడా అందుబాటులో ఉంచుతామని తెలిపారు. జిల్లా ఉద్యాన అధికారి డి.ఉమాదేవి మాట్లాడుతూ గ్రామస్థాయిలో ఉన్న అధికారులు ప్రతి ఒక్కటి రైతులకు సబ్సిడీ పథకాలు, ఉద్యాన శాఖకు మరియు రైతులకు వారధిగా ఉండి అభివృద్ధి పథంలో నడిపించాలని తెలిపారు. ఉద్యాన శాఖ అధికారి రత్నకుమార్ మాట్లాడుతూ డ్రిప్ ఇరిగేషన్ లో షెడ్యూల్ కులాలు షెడ్యూల్ తెగల రైతులకు డ్రిప్ ఇరిగేషన్ సిస్టంను 100% సబ్సిడీతో రైతులకు ఇవ్వబడునని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సూరి, ఏఈఓ బి మురళీకృష్ణ, ఉద్యాన శాఖ అధికారి శ్రీనివాసులు, గ్రామ వ్యవసాయ సహాయకులు గీతా వాణి, గ్రామ పశు సంవర్ధక సహాయకులు రాజేంద్ర ప్రసాద్, టిడిపి నాయకులు భాస్కర్ నాయుడు, రైతులు పాల్గొన్నారు.

# సర్వీస్ రూల్స్ అమలు చేసిన తర్వాతే బదిలీలు జరగాలి






సచివాలయ ఉద్యోగులు మండల పరిషత్ అభివృద్ధి ఉప అధికారికి వినతి పత్రం అందించిన ఉద్యోగులు

**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** ప్రభుత్వం ఇటీవలే సచివాలయ ఉద్యోగుల ట్రాన్సర్ల విషయాన్ని స్పందించిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో హీరేహాళ్ మండల గ్రామ వార్డు సచివాలయ అన్ని శాఖల ఉద్యోగులకు ప్రమోషన్ ఛానెల్ కల్పించి, స్పష్టమైన జాబ్ చార్ట్ ఇచ్చి సర్వీస్ రూల్స్ అమలు చేసిన తర్వాత మాత్రమే ట్రాన్స్ఫర్ పక్రియ జరపాలని ఉద్యోగుల ఉప ఎంపీడీవో యోగానందుకు మంగళవారం పరిషత్ కార్యాలయంలో వినతి అందించారు. ట్రాన్స్ఫర్ ప్రక్రియ సీనియారిటీ , మెరిట్ జాబితాలు విడుదల చేసి సజావుగా పారదర్శకంగా జరిగే లాగున, ఏ ఒక్క అభ్యర్థికి నష్టం జరుగకుండా చూడమని అభ్యర్థిస్తున్నాము. సచివాలయ ఉద్యోగులకి రావాల్సిన నోషనల్ ఇంక్రిమెంట్ మరియు పెండింగ్ అరియర్ వెంటనే క్లియర్ చేయాలి. నోషనల్ ఇంక్రిమెంట్స్ కొరకు తక్షణమే ఒక కమిటీని ఏర్పాటు చేయవసిందిగా డిమాండ్ చేశారు. అంతేకాకుండా . రేషనలైజేషన్ ప్రక్రియ ద్వారా ఏర్పడిన మిగులు సిబ్బందిని ప్రభుత్వం ఏ విధంగా వినియోగించు కుంటుంది అనే విషయం పై స్పష్టత ఇవ్వాలి.. అలాగే బదిలీ ప్రక్రియలో ఉద్యోగులు సొంత మండలాల్లో పని చేసుకునేందుకు అవకాశం కల్పించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి నివేదిక పంపాలని అధికారులకు సచివాలయం ఉద్యోగులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఇంజనీర్ అసోసియేషన్ అధ్యక్షుడు చంద్ర, సంక్షేమ సహాయకుడు నారాయణస్వామి, మహిళా పోలీసులు శ్వేత, అనిత, అన్ని సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు

## రిలే నిరాహార దీక్షలు చేపట్టిన ఆప్కాస్ పారిశుద్ధ్య కార్మికులు



**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** హిందూపురం ఆప్కాస్ పారిశుద్ధ్య మున్సిపల్ కార్మికులు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మున్సిపల్ కార్యాలయం వద్ద రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఈఎస్ వెంకటేష్, హిందూపురం పట్టణ కన్వీనర్ రాము కార్మికులకు మద్దతిస్తూ దీక్షలు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గత 30 సంవత్సరాల నుండి 45 వేల మంది కార్మికులు ప్రజలకు పారిశుద్ధ పనులు చేస్తూ పౌరుగు సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు. ఇన్ని సంవత్సరాలు పనిచేసిన కార్మికులకు లేబర్ చట్టాల ప్రకారం కనీస వేతనం గాని ఉద్యోగ భద్రత గాని రిటైర్మెంట్ బెనిఫిట్స్ గాని కుటుంబ సభ్యులకు ఉద్యోగముగాని ఏ ఒక్కటి కూడా అమలు కావడం లేదనీ కరోనా టైంలో ప్రభుత్వం ఫ్రంట్ లైన్ వర్కర్లుగా ఉండాలని ఆదే ఆదేశిస్తే ప్రాణాలు పణంగా పెట్టి ప్రజల ప్రాణాలు కాపాడుతూ పారిశుద్య పనులు నిర్వహించడం జరిగిందన్నారు. హిందూపురం మున్సిపాలిటీలో గత నాలుగు సంవత్సరాలు నుండి ఇప్పటికి 9 మంది కార్మికులు చనిపోవడం మరియు 17మంది కార్మికులు రిటైర్డ్ కావడం జరిగింది వీరికి ఇప్పటివరకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ గాని కుటుంబ సభ్యులకు ఉద్యోగం గాని మున్సిపాలిటీ అధికారులు కల్పించలేదనీ ఇప్పటికైనా కార్మిక సమస్యలను దృష్టిలో పెట్టుకొని సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు మల్లికార్జున, కార్యదర్శి జగదీష్, కోశాధికారి ఆనందు, జాయింట్ సెక్రెటరీ రామచంద్ర, ఉపాధ్యక్షులు చంద్ర, లీడర్స్ మూర్తి, బాబయ్య, రామాంజినప్ప, నారాయణస్వామి, మహిళా లీడర్స్ కవితమ్మ, గంగ రత్నమ్మ, మహేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి కూటమి దారి తప్పుతున్న ఏడాది పాలన బుక్లెట్ విడుదల

### సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎం కృష్ణమూర్తి



**కూడేరు మేజర్ న్యూస్:** కూడేరు మండల కేంద్రంలోని బస్టాండ్ సర్కిల్ నందు కార్పొరేట్లకు వరాలు పేదలకు శాపాలు దారి తప్పుతున్న టిడిపి కూటమి ఏడాది పాలన బుక్లెట్ ను విడుదల చేయడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం కృష్ణమూర్తి మాట్లాడుతూ..తెలుగుదేశం నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి 2025 జూన్ 12 నాటికి సంవత్సరం పూర్తయింది జగన్ ప్రభుత్వం పై తీవ్ర అసంతృప్తితో ప్రజలు టిడిపి కూటమికి ఎన్నడూ లేనంత ఘనవిజయం చేకూర్చారు తమ ఆశలకు తగ్గట్లుగా పాలన లేదని నేడు ప్రజలు పెదవి విరుస్తున్నారు టిడిపి జనసేన శ్రేణులు సైతం సంతృప్తిగా లేరు ఆశలు సన్నగిల్లి అసంతృప్తిగా ఉన్నారు. సూపర్ సిక్స్ హామీలు అమలులో నత్త నడక నెలకు 3000 నిరుద్యోగ భృతి యువతకు 25 లక్షల ఉద్యోగాలు మెగా డీఎస్సీ ఫైల్ పై మొదటి సంతకం యువతకు 20 లక్షల ఉద్యోగాలు ప్రతి రైతుకు ఏటా 20,000 ఆర్థిక సహాయం రైతుకు గిట్టుబాటు ధరల కోసం ప్రత్యేక నిధి ప్రతి మహిళకు నెలకు 1500 /-19 సంవత్సరాల నుండి 50 సంవత్సరాల వరకు సంవత్సరానికి 18000 రూపాయలు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం స్కూలుకు వెళ్లే ప్రతి విద్యార్థికి ఏడాదికి 15000 ఎంత మంది ఉంటే అందరికీ ఇంటింటికి రక్షిత త్రాగునీరు ప్రతి ఇంటికి కొళాయి కనెక్షన్ ఇల్లు లేని ప్రతి ఒక్కరికి మూడు సెంట్లు ఇంటి స్థలం ఐదు లక్షలతో గృహ నిర్మాణం వంటి హామీలను సంవత్సరము పూర్తయిన అమలు చేయలేదు వీటితో పాటు 146 రకాల హామీలను కూటమి ప్రభుత్వం హామీలు ఇచ్చింది ఇప్పటికైనా వెంటనే ఇచ్చిన హామీలను వేగంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎస్ కరీం సాబ్ మండల నాయకులు కే వెంకటేశులు మల్లికార్జున లక్ష్మీదేవి ఆకులప్ప పాల్గొన్నారు

## గ్రామీణ కార్మికుల స్థితిగతులపై సర్వే నిర్వహించిన సిఐటియు



**లేపాక్షి, మేజర్ న్యూస్:** మండలంలోని కంచి సముద్రంలో గ్రామీణ స్థితిగతులపై మంగళవారం సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సర్వే నిర్వహించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఫిరంగి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో కార్మికులు, శ్రామికులు వారి స్థితిగతులపై కంచి సముద్రం గ్రామంలో ఇంటింటికి వెళ్లి గ్రామంలో ఉపాధి హామీ పథకంలో కార్మికులు దినసరి కూలి వేతనాలు, అసంఘటిత కార్మికుల ఆర్థిక స్థితిగతులపై సర్వే నిర్వహించి ఈ సర్వే ఆధారంగా రాబోయే కాలంలో కార్మికుల హక్కుల కోసం కృషి చేస్తామని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో లేపాక్షి సిఐటియు నాయకులు కృష్ణమూర్తి, రామచంద్ర ,స్కీం వర్కర్లు, అంగన్వాడి కార్మిక సంఘం నాయకులు ధనమ్మ, భాగ్యమ్మ, మాధవి, రూప, రత్నమ్మ, శివమ్మ, ఆశా, రామాంజనమ్మ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ మంజునాథ దేవాలయంలో మాస శివరాత్రి పూజలు

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండలంలో స్థానిక శ్రీ మంజునాథ స్వామి దేవాలయంలో ప్రతి నెల మాస శివరాత్రి కార్యక్రమాలు నిర్వహించడంలో భాగంగా సోమవారం మాస శివరాత్రి సందర్భంగా స్వామివారికి పూజలు నిర్వహించారు. మాసశివరాత్రి సందర్భంగా శ్రీ మంజునాథ స్వామి మూల విరాట్ కుఉదయం నుంచి అభిషేకలు, రుద్రాభిషేకం, ప్రత్యేక పూజా లు నిర్వహించి అనంతరం స్వామివారికి మంగళహారతి నిర్వహించారు. వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదము అందించారు. అలాగే సాయంత్రం స్వామివారికి, అభిషేకాలు, పూజా కార్యక్రమాలు నిర్వహించి, పూజా కార్యక్రమాల అనంతరం వచ్చిన భక్తులకు అన్నదానము కార్యక్రమం నిర్వహించరు. స్వామివారిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. రాత్రికి భజన కార్యక్రమాలు నిర్వహించారు. సోమవారం రోజున అన్నదాన కార్యక్రమం కీర్తి శేషులు నల్లప్ప కుమారుడు తిప్పేరుద్ర నిర్వహించారు.

## జగన్ ను కలిసిన ధనుంజయ్ యాదవ్



**అనంతపురం, మేజర్ న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మంగళ వారం వైఎస్ఆర్ సీపీ బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ధనుంజయ్ యాదవ్, ఆయన తనయుడు సాయి హెూత్రజ్ఞ మర్యాదపూ ర్వకంగా కలి శారు. ఈ సందర్భంగా జగన్ కు పుష్పగుచ్ఛం అందజేసి పార్టీ అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా పని చేస్తానని తెలియజేసినట్లు తెలిసింది. వైయస్ జగన్ సైతం ఎంతో ఆప్యాయంగా ఏమి యాదవ్ బాగున్నావా అంటూ పలకరించిన తీరును ధనుంజయ్ యాదవ్ మేజర్ న్యూస్ తో పంచుకున్నారు. నాయకుడు అంటే అలా ఉండాలని తాను సామాన్య కార్యకర్తగా ఉన్నప్పటినుండి ఆయన ఆప్యాయపలకరింపులో ఎలాంటి మార్పు తనకు కనిపించలేదని ఆయన కోసమే పని చేస్తానని అన్నారు.

## తెదేపా హయాంలోనే గ్రామాల అభివృద్ధి



**రాప్తాడు మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ హయాంలోని గ్రామాలు అభివృద్ధి పథంలో నడుస్తున్నాయని తెదేపా నాయకులు సోమర నారాయణస్వామి , నంబూరి మధు అన్నారు. మంగళవారం అంపాపురం గ్రామంలో జరుగుతున్న సిసి రోడ్డు పనులను వారు పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే పరిటాల సునీత మండల తెదేపా ఇన్చార్జ్ ధర్మారం మురళి ఆధ్వర్యంలో మండలంలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని ప్రతి గ్రామంలో ఎక్కడ చూసినా సిసి రోడ్ నిర్మాణాలు పూర్తయ్యాయని గత వైకాపా ప్రభుత్వంలో ఏ గ్రామంలో కూడా ఒక్క సీసీ రోడ్డు వేసిన పాపాన పోలేదని అభివృద్ధి ఒక్క తెదేపా పార్టీతోనే సాధ్యమవుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక తెదేపా నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.




## నగర ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటం ఉధృతం చేస్తాం

### -సిపిఐ నగర కార్యదర్శి ఎన్. శ్రీరాములు

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** నగర అభివృద్ధి, ప్రజల సమస్యలు, పేదలందరికీ ఇల్లస్థలాల కోసం సిపిఐ నగర సమితి ఆధ్వర్యంలో పోరాటాలు ఉధృతం చేస్తామని మూడవసారి సిపిఐ నగర కార్యదర్శిగా ఎన్నికైన ఎన్ శ్రీరాములు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక నీలం రాజశేఖరరెడ్డి భవన్ లో జరిగిన విలేకరుల సమావేశంలో శ్రీరాములు మాట్లాడుతూ సిపిఐ నగర 21వ మహాసభలు విజయవంతంగా ముగిశాయని, ఈ మహాసభలలో నగర అభివృద్ధిపై అనేక తీర్మానాలు చేశామని,ముఖ్యంగా గుత్తిరోడ్డులో ఉన్న డంపింగ్ యాడ్ను తరలించాలని ప్రజా ప్రతినిధులను నిలదీయడం, నగరంలో చిన్న పాటి వర్షాలకు రోడ్లు అన్ని జలమయంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న సందర్భంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటు చేయాలనీ,నెలకు రూ. 20వేల లోపు ఆదాయం ఉన్న ప్రభుత్వ రంగంలో పనిచేసే కార్మికులకు సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయాలని, ప్రభుత్వం ఎన్నికల లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని పోరాటం చేయనున్నట్లు తెలిపారు. సిపిఐ నగర కార్యదర్శిగా మూడవసారి ఎన్ శ్రీరాములు, సహాయ కార్యదర్శి గా రెండవసారి బి.రమణ, కొత్తగా మరో సహాయ కార్యదర్శి గా కార్మిక నాయకులు వీకే కృష్ణుడుతో పాటు 83 మంది కార్యవర్గ సభ్యులు, 23 మంది కౌన్సిల్ సభ్యులను మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నిక జరిగినట్లు తెలిపారు. ఈ సమావేశంలో కార్యవర్గ సభ్యులు కె. అల్లిపీరా,ఎలుట్ల నారాయణ స్వామి,ఈ.ప్రసాద్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## భూ కబ్జా దారుల నుండి కాపాడండి

### -సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ కు బాధితుల విజ్ఞప్తి



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్:** అనంతపురం రూరల్ మండలం కక్కలపల్లి గ్రామ పొలంలోని సర్వే నెంబర్ 242లోని 3.50ఎకరాల భూమిని కబ్జాదారుల నుండి కాపాడాలని భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ గారిని భూమి బాధితులు వినతి పత్రాన్ని అందజేశారు. గత కొన్ని రోజులుగా మమ్మల్ని భౌతికంగా దాడి చేస్తూ.. చిత్రహింసలకు గురి చేస్తున్నారని కన్నీటి పర్వతమయ్యారు.వారి నుండి మమ్మల్ని మీరే కాపాడాలని మంగళవారం రాష్ట్ర సిపిఐ కార్యాలయంలో రామకృష్ణ గారిని అనంతపురం జిల్లా సిపిఐ కార్యదర్శి సి.జాఫర్ ద్వారా కలిసి విన్నవించారు. ఈ విషయాన్ని రామకృష్ణ వెంటనే రాష్ట్ర ఐటి మరియు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. న్యాయమైన సమస్యను మీరు పరిష్కరించాలని రామకృష్ణ లోకేష్ ను కోరారు. గతంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పికి పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ అక్కడ న్యాయం జరగలేదని బాధితులు రామకృష్ణ దగ్గర వాపోయారు. శాంతి కాముకులైన ఆర్యవైశ్యులపై ఇలాంటి దౌర్జన్యాలు చేయడం సరైనది కాదని రాష్ట్ర సిపిఐ కార్యదర్శి రామకృష్ణ , జిల్లా సిపిఐ కార్యదర్శి జాఫర్ ఖండించారు.

## ఎస్సీ నిరుద్యోగ యువతీ, యువకులకు నైపుణ్య శిక్షణ ఇవ్వాలి

### ఎస్సీ కార్పొరేషన్ ఈడీకు ఎమ్మార్పీఎస్ నాయకుల విజ్ఞప్తి

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్:** స్కిల్ డెవలప్మెంట్ ద్వారా ఎస్సీ నిరుద్యోగ యువతీ, యువకులకు నైపుణ్య శిక్షణ ఇచ్చి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని ఎస్సీ కార్పొరేషన్ ఈడీను ఎమ్మార్పీఎస్ నాయకులు కోరారు. మంగళవారం జిల్లా ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయంలో నూతన ఈడిను ఆమె చాంబర్లో శాలువా మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాయలసీమ జిల్లాల అధ్యక్షులు అక్కులప్ప మాట్లాడుతూ కరువుకు నిలయమైన అనంతపురం జిల్లాలో దళితులు అత్యధిక జనాభా ఉన్నారని, ముఖ్యంగా ఉన్నత చదువులు చదువుకున్న దళిత విద్యార్థులు ఉద్యోగ ,ఉపాధి అవకాశాలు లేక నిరుద్యోగులుగా ఉన్నారని, నగరంలోని టీవీ టవర్ సమీపంలో ఎస్సీ కార్పొరేషన్ కు సంబంధించి పది ఎకరాల భూమి ఉందని, ఇందులోనే ఉన్న భవనాలలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటుచేసి శిక్షణ ఇవ్వాలన్నారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 2015-16 ఎన్. ఎస్. ఎఫ్. డిసి పథకం కింద వాహనాలు పొందిన ఎస్సీ యువకుల



నుండి రుణాలు రికవరీ చేసే విషయంలో.. ఇబ్బందులకు గురి చేస్తూ... వారికి జామీను వేసిన ఉద్యోగులను కూడా వేతనాలు కట్ చేసి వేధిస్తున్నారని తెలిపారు.కొందరు ప్రభుత్వ అధికార ఉద్యోగాలు చేస్తున్న వారు బినామీ పేరు మీద వాహనాలు కొనుగోలు చేస్తున్నారని, అలా కాకుండా ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఇచ్చిన వాహనాలను వారికి బాడుగకు ఇవ్వాలని ఈడిని కోరారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాలు ఇవ్వాలని, పాత పద్ధతిలో ఏ రీతిలో అయితే రెండెకరాల భూమిని కొనుగోలుచేసి ఇచ్చేవారో అదే విధంగా ఇవ్వాలని ఈడిని కోరారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## పాఠశాల మరమ్మతులు పనులు వెంటనే మొదలు పెట్టండి

### జనసేన, బిజెపి నాయకులు

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** కేంద్రంలోని స్థానిక డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కాలనీలో ఉన్న ప్రాథమికోన్నత పాఠశాలను జనసేన, బి.జే.పీ మండల అధ్యక్షులు కాశంశెట్టి సుధీర్, మధు సందర్శించారు. ఆక్కడ పాఠశాల స్థితిగతులను ప్రధానోపాధ్యాయులను, విద్యార్థులను ఆరా తీయగా పాఠశాలలో సరైన తరగతి గదులు లేవని, చెట్లకింద, వరండాలో తరగతులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు నాగార్జున రెడ్డిని అడగగా పాఠశాలలో ప్రస్తుతం 1వ తరగతి నుండి 5 తరగతి వరకు తరగతులు నిర్వహిస్తున్నామని, 5 తరగతులకు గాను 50మందికి పైగా విద్యార్థులు చదువుతున్నారని, పాఠశాలలో విద్యార్థులకు సరైన సదుపాయాలు లేవని, ఉపాధ్యాయులకు, విద్యార్థులకు నిర్మించిన మరుగుదొడ్లు అసంపూర్తిగా ఉన్నాయని, వంటకు మరియు ఇతర అవసరాలకు సరైన మంచినీటి సదుపాయం లేదని, మధ్యాన్నం భోజనం తరువాత తాగటానికి నీరు లేవని, తరగతి గదులను మరమ్మత్తులు చేయించాలని, తరగతి గదుల నిండా



పాఠశాల మరమ్మత్తుల ఉపయోగించే సామగ్రిని ఉండడంతో విద్యార్థులు పాఠశాల ఆవరణలోని చెట్ల కింద చదువు చెప్పాల్సి వస్తుందని వాపోయారు. ఈ సమస్యలపై విద్య అధికారులతో మాట్లాడి తరగతి గదులు మరమ్మత్తులు చేయించి, పెద్దగా ఉన్న తరగతి గదుల మధ్య గోడ నిర్మించి రెండు గదులుగా నిర్మించే విధంగా, అలాగే తరగతి పైకప్పు ఫ్లోరింగ్ చేయించి కింద టైల్స్ పరిచే విధంగా చర్యలు తీసుకొనే లాగా, మరుగుదొడ్లకు సంబంధించిన సామగ్రి సైతం పాఠశాల్లోనే ఉందని వాటిని ఉపయోగించి విద్యార్థుల సమస్యలను తీర్చాలని జనసేన, బి.జె.పి. నాయకులు అధికారులకు తెలిపారు. అనంతరం ఎంఈఓ లు మల్లారెడ్డి, హరికృష్ణ పాఠశాల సమస్యల మీద నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వన్నూరుస్వామి, మనోహర్, అభి, రంజిత్, శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టు వదలని టీడీపీ నాయకులు

### తెగిన రోడ్డుకు సొంత నిధులతో 10వ సారి మరమ్మతులు

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** వేదవతి హగిరిలో ఉన్న రోడ్ విషయంలో పట్టువదలకుండా 10వ సారి సొంత నిధులతో తెలుగుదేశం పార్టీ నాయకులు రోడ్ కు మరమ్మత్తు పనులు చేసి అందరి చేత శబాష్ అనిపించుకొన్నారు. హెచ్ ఎల్ సి కాలువ రోడ్ పై ప్రయాణాలు నిలిపివేయడంతో అప్పటినుండి వాహన రాక పోకలు స్థానిక వేదవతి దారిలో కొనసాగుతున్నాయి. కాని గత ఏడాది నుండీ వర్షం వచ్చిన ప్రతి సారి వేదవతి హగిరి పొంగి పొర్లి రోడ్ కొట్టుకుపోవడం జరుగుతు వస్తుంది. దీంతో స్థానిక టీడీపీ నాయకులు లాలెప్ప, ఆనంద్, రమేష్, చంద్రశేఖర్గుప్తా, కురుబ నాగరాజు, చాంద్ బాషా ఆధ్వర్యంలో సొంత నిధులుతో ఇప్పటికి దాదాపు 10 సార్లు రోడ్ వేసి అందరి చేత శబాష్ అనిపించుకొంటున్నారు. మంగళవారం కూడా తాజాగా తెగిన రోడ్ కు మట్టి వేసి రోడ్ ను మరమ్మాతులు చేసి రోడ్ మార్గాన్ని సుగమానం



చేసారు. ఈ రోడ్డుమీద భారీగా ఇసుక టిప్పర్లు వెళ్తుండడంతో రోడ్డు పూర్తిగా పాడైపోతూ వాహనాలకు ఇబ్బందికరంగా మారింది తెలుగుదేశం పార్టీ నాయకులు చొరవతో రోడ్డు మార్గం సుమగమనం కావడంతో ప్రజలు ఆనందం వ్యక్తపరిచారు.

## వెలిగొండ, బూదగవి గ్రామాల్లో పొలం పిలుస్తోంది

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ఖరీఫ్ సాగులో భాగంగా రైతులు ఎక్కువ మోతాదులో ఎరువులు, పురుగు మందులు వాడకుండా, వ్యవసాయ అధికారుల సూచనల మేరకు పంటల సాగులో మెలకువలు పాటిస్తే అధిక దిగుబడి సాధ్యమవుతుందని మండల వ్యవసాయ అధికారి రామకృష్ణుడు తెలిపారు. మంగళవారం మండలంలోని వెలిగొండ, బూదగవి గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో వర్షాదారిత మెట్టు భూములు ఉన్నందున ఇక్కడ రైతులు కంది పంట ఎక్కువగా పండిస్తున్నట్లు గుర్తు చేశారు. కంది పంట విత్తు జూలై నెలలో ప్రారంభమవుతుందని తెలిపారు. అనంతరం బూదగవి రైతులు వేసవిలో సాగు చేసిన వేరుశనగ పంటను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పంట కాలవ్యవధి 90రోజులు గడిచి పోయినందున వేరుశనగను పచ్చ పురుగు, పచ్చ దోమ ఆశిస్తున్నట్టు సూచించారు. పురుగు నివారణకు ఇమా మెక్టిన్ బెంజోయేట్, ఇమిడాకు లో ఫ్రిడ్ మందును ఒక గ్రాము ఒక లీటర్ చొప్పున ఎకరాకు 100గ్రాములు,250 ఎంఎల్ చొప్పున పిచ్చి కారి చేయాలని తెలిపారు. రైతు పిలుస్తోంది కార్యక్రమానికి హాజరైన అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్ ఆధ్వర్యంలో రైతులకు భీమా పట్ల అవగాహన కల్పించారు. వేరుశనగ, పత్తి, ఆముదం పంటలకు ఇన్సూరెన్స్ సౌకర్యం ఉందని, అన్నదాతలు ఈ అవకాశాన్ని సద్వినియోగం



చేసుకోవాలన్నారు. సంబంధిత పంటలకు వాతావరణ ఆధారిత భీమా కింద ఎకరా వేరుశనగకు రూ.640లు, పత్తి పంట ఎకరాకు రూ.1140లు ప్రీమియం చెల్లించాలన్నారు. అదేవిధంగా దిగుబడి ఆధారిత భీమా కింద ఎకరా కంది పంటకు రూ.80లు, ఎకరా మొక్కజొన్నకు రూ.132లు, ఆముదం ఎకరా పంటకు రూ.80లు ప్రీమియం చెల్లించాలన్నారు. పంట ధ్రువీకరణ పత్రంతో పాటు ఆధార్, పట్టాదారు పుస్తకం తీసుకొని మీ సేవ కేంద్రం లేదంటే కామన్ సర్వీస్ సెంటర్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధి శ్రీనివాస్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు షఫీ, శ్రీ లీల, గ్రామ రైతులు మాజీ సర్పంచ్ చిరంజీవి, అఖిల్, చక్రి, బి భీమన్న, తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.